మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# గర్భిణీల ఆరోగ్య పరిరక్షణ..!

**రక్తహీనత నిర్మూలనకై కేసీఆర్ న్యూట్రిషన్ కిట్**

**ఉమ్మడి జిల్లాలో మూడు వైద్య కళాశాలలు కలిగిన జిల్లా పాలమూరు...**

**రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్**



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** పేద ప్రజల పట్ల, మహిళల పట్ల ఎంతో అభిమానం, గౌరవం కలిగిన సీఎం కేసీఆర్ పేద గర్భిణీలకు రక్తహీనత నుండి కాపాడి ఆరోగ్యవంతమైన జీవితాన్ని ఇవ్వడానికి కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ అనే బృహత్తరమైన పథకాన్ని నేడు తెలంగాణలోని 9 జిల్లాల్లో ప్రారంభించారని రాష్ట్ర ప్రొహిబిషన్, క్రీడలు, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. రక్తహీనత ఎక్కువ కలిగి ఉన్న నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల్, కామారెడ్డి, వికారాబాద్, ములుగు, అదిలాబాద్, జయశంకర్, భూపాలపల్లి, భద్రాద్రి, కొత్తగూడెం, అసీఫాబాద్ జిల్లాల్లో బుధవారం ఉదయం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, శాసన సభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఇతర మంతులతో కలిసి కామారెడ్డి జిల్లాలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేసీఆర్ న్యూట్రిషన్ కిట్‌ను ప్రారంభించగా... నాగర్‌కర్నూల్ జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కేసీఆర్ న్యూట్రిషన్ కిట్‌లో ఐరన్ పెంచగలిగే ఖర్జురా పండ్లు, ప్రోటీన్లు కలిగిన హార్లిక్స్, నెయ్యి, ఐరన్ సిరప్, ఆరోగ్య మాత్రలు కలిగి ఉన్నాయని సూచించారు. కిట్‌లోని వస్తువులు గర్భిణీలు మాత్రమే తిని ఆరోగ్యం మెరుగు పర్చుకొని ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనివ్వాలన్నారు. అంతకు ముందు కేసీఆర్ కిట్ న్యూట్రిషన్ కిట్ పోస్టర్‌ను విడుదల చేసి గర్భిణీలకు కిట్‌లను, ఎఎన్ఎంలకు చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్, మున్సిపల్ చైర్మన్ కల్పన భాస్కర్, గ్రంథాలయ చైర్మన్ హన్మంత్‌రావు, కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుధాకర్‌లాల్, ఆసుపత్రి సూపరింటెండెంట్ రఘు, మార్కెట్ కమిటీ చైర్మన్ కుర్మయ్య, జెడ్పీటీసీలు, ఎంపీపీలు తదితరులు ఉన్నారు.



గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

# మాతా, శిశు మరణాలు తగ్గించడమే న్యూట్రిషన్ కిట్స్ లక్ష్యం..!

- **బిడ్డ సంరక్షణ కోసం కెసిఆర్ కిట్..!**
- **తల్లి సంరక్షణ కోసం కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ భావితరాలకు శారీరకంగా,**
- **మానసికంగా బలమైన వారసత్వాన్ని ఇద్దాం**
- **వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి**
- **జోగులాంబ గద్వాల జిల్లాలో కెసిఆర్ న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ ప్రారంభం**
- **జోగులాంబ గద్వాల జిల్లాకు 5518 కిట్లు మంజూరు**

**మహబూబ్‌నగర్‌బ్యూరో (గద్వాల),డిసెంబరు21 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని కె.ఎస్ ఫంక్షన్ హాల్‌లో కెసిఆర్ న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ కార్యక్రమం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి,ఎమ్మెల్యే డా. అబ్రహాం, జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత హాజరయ్యారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు,శాసనసభ పక్షపతి చేతుల మీదుగా జూమ్ మీటింగ్‌లో పథకం ప్రారంభించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో మంత్రి చేతుల మీదుగా ప్రారంభించి గర్భిణీ స్త్రీలకు ఏడు రకాల పౌష్టికాహారంతో కూడిన న్యూట్రిషన్ కిట్ మంత్రి, ఎమ్మెల్యేలు, కలెక్టర్, జడ్పీ ఛైర్మన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోని శుద్ధమైన, సురక్షితమైన తాగునీటితో 70 శాతం రోగాలు దూరమవుతాయని తెలిపారు. ఆరోగ్య పరంగా బలోపేతమైప్పుడే సమాజాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి కెసిఆర్ కెసిఆర్ కిట్, కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ ద్వారా దేశానికి ఒక సందేశాన్ని ఇచ్చారని కొనియాడారు. రేపటితరం గొప్పగా చేసుకోవడంలో ఇలాంటి సంక్షేమ పథకాలు ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచన వల్ల కెసిఆర్ కిట్‌తో పాటు ప్రస్తుతం ఏడురకాల పోషక పదార్థాలతో కూడిన న్యూట్రిషన్ కిట్స్ గర్భినీ స్త్రీలకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గత పాలకులు వైద్య రంగాన్ని పూర్తిగా విస్మరించారని విమర్శించారు. కనీస సౌకర్యాలు లేక పేద ప్రజలు మెరుగైన వైద్యానికి దూరమై ప్రాణాలు కోల్పోయే వారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ స్వరాష్ట్రంలో వైద్యరంగం బలోపేతం చేయడమే లక్ష్యంగా సంబంధిత శాఖ మంత్రి హరీష్‌రావు ద్వారా పని చేస్తున్నారని తెలిపారు. విజ్ఞులైన ప్రజలు ఆలోచన చేయాలని దేశ రాజకీయాల వైపు అడుగులు వేస్తున్న కెసిఆర్‌కు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ న్యూట్రిషన్ కిట్‌లలో ఉన్నవాటిలో కిలో న్యూట్రిషన్ మిక్స్ పౌడర్, కిలో ఖర్జూర, ఐరన్ సిరప్ 3 బాటిల్స్, 500 గ్రాముల నెయ్యి, ఆల్బెండజోల్ టాబ్లెట్, కప్పు, ప్లాస్టిక్ బాస్కెట్, ఎనీమియా నుంచి విముక్తి, రక్తహీనత (ఎనిమియా) గర్భిణుల పాలిట శాపంగా మారుతుందని, గర్భిణీలకు ప్రసవాలు సంక్లిష్టంగా మారుతున్నాయన్నారు. ఎనీమియా నివారించడం వల్ల మాతృ మరణాలను గణనీయంగా తగ్గించవచ్చని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. మాతా శిశు సంరక్షణ కోసం ఇప్పటికే అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం మాతృ మరణాలు తగ్గించడంలో గొప్ప వృద్ధిని నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈనెలలో కేంద్ర ప్రభుత్వం శాంపిల్ రిజిస్ట్రేషన్ సర్వే ప్రకారం మాతృమరణాల రేటు 2014లో 92 ఉండగా, ప్రస్తుతానికి 43కి తగ్గింది. మాతృ మరణాలు తగ్గించడంలో దేశంలోనే మూడో స్థానంలో నిలిచిందన్నారు. ఆ సంఖ్యను మరింత తగ్గించేందుకు గాను మన ముఖ్యమంత్రి కెసిఆర్ న్యూట్రిషన్ కిట్స్ పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు.



తల్లి,బిడ్డ సరైన పోషకాహారం లేకపోవడం వల్ల తల్లితోపాటు పుట్టబోయే బిడ్డ కూడా అనారోగ్యం పాలవుతుందని పేర్కొన్నారు. సీఎం కెసిఆర్ వైద్యపరంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా దేశానికి తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా సాధారణ కాన్పులు చేయడంలో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. అదేవిధంగా కెసిఆర్ కిట్ నమోదులో, ఆరోగ్యశ్రీ అమలులో రాష్ట్రంలోనే జోగులాంబ గద్వాల జిల్లా మొదటిస్థానంలో ఉందని తెలిపారు. వైద్యులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు సేవా దృక్పదంతో చేయాలని సూచించారు. గద్వాల ప్రాంత అభివృద్ధిలో మీవంతు పాత్ర పోషించాలని కోరారు. అనంతరం గర్భిణీ స్త్రీలు, ఆశా కార్యకర్తలతో మంత్రి మాట్లాడారు. కెసిఆర్ కిట్, కెసిఆర్ న్యూట్రిషన్ కిట్‌పై వారి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్‌గౌడ్, జడ్పీ వైస్ ఛైర్మన్ సరోజమ్మ, ఎంపిపిలు విజయ్, రాజారెడ్డి, మనోరమ్మ, జడ్పీటిసిలు రాజశేఖర్, ప్రభాకర్‌రెడ్డి, పద్మ, వెంకటేశ్వర్,బాసు శ్యామల, కౌన్సిలర్లు, నాయకులు, వైద్యాధికారులు, ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు .



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి



గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్లు అందజేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

# ఉత్కంఠకు తెర..!



- **జెడ్పీ చైర్మన్ పీఠంపై భరత్‌ప్రసాద్...**
- **ప్రగతి భవన్‌కు జిల్లా ఎమ్మెల్యేలు...**
- **కేటీఆర్ సమక్షంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎంపిక...**
- **సీల్డ్ కవర్‌లో చైర్మన్ పేరు**
- **నేడే జెడ్పీ చైర్మన్ ఎన్నిక..**

– మిగతా 2 లో..

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** గత కొన్ని రోజులుగా జిల్లా వ్యాప్తంగా ప్రధాన చర్చనీయ విషయం జిల్లా పరిషత్ చైర్మన్ ఎంపిక. మాజీ చైర్మన్ పెద్దపల్లి పద్మావతి జెడ్పీటీసీ ఎన్నిక చెల్లక పోవడంతో ఆమె చైర్మన్ పదవికి అనర్హులిగా ఎన్నికల కమిషన్ ప్రకటించడంతో చైర్మన్ పదవి ఖాళీ ఏర్పడింది. దీంతో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్‌గా ఉన్న ఠాకూర్ బాలాజీసింగ్ ఇన్‌చార్జి చైర్మన్‌గా తాత్కాలికంగా ఎన్నికయ్యారు. ఈ క్రమంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన చైర్మన్ పదవి బీసీలకు ఎలా కేటాయిస్తారని ఎన్నికల కమీషన్ మరియు కొంత మంది ట్రిబ్యునల్‌కు వెళ్లడంతో చైర్మన్ ఎన్నిక అనివార్యమైంది. దీంతో ఈ నెల 22న చైర్మన్ ఎన్నిక చేపట్టాలని ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేయడంతో పార్టీ అధిష్టానం ఈ విషయంపై సీరియస్‌గా స్పందించింది.

**తన కుమారుడికి చైర్మన్ పదవి ఇవ్వాలని పట్టుబట్టిన ఎంపీ రాములు**

నాగర్‌కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు తన కుమారుడు కల్వకుర్తి జెడ్పీటీసీ భరత్‌ప్రసాద్‌కు జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ఇవ్వాలని అధిష్టానంతో గట్టిగా పట్టుబట్టినట్లు సమాచారం. తొలుత జిల్లా పరిషత్ ఎన్నికల్లో అధిష్టానం భరత్‌ప్రసాద్ పేరు ప్రతిపాదించిన జిల్లా ఎమ్మెల్యేలు సుముఖంగా లేకపోవడంతో అన్యూహంగా తెల్కపల్లి జెడ్పీటీసీ పద్మావతి పేరు తెరపైకి తీసుకొచ్చి ఆమెకు చైర్మన్ పదవిని కట్టబెట్టారు. జరిగిన పరిస్థితుల్లో ఆమె అనర్హులు కావడంతో తన కుమారుడికి చైర్మన్ పదవి ఇవ్వాలని ఎంపీ రాములు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లతో పట్టుబట్టినట్లు సమాచారం. ఈ క్రమంలో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు భరత్‌కు జెడ్పీ పీఠం ఇవ్వడం వల్ల జిల్లాలో పలు సమస్యలు వస్తాయని సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ వద్దకు వెళ్లి భరత్‌కు అవకాశం ఇస్తే కలిగే సమస్యల గురించి వివరించినట్లు సమాచారం.

**ఎమ్మెల్యేలకు తలనొప్పిగా మారిన జెడ్పీ చైర్మన్ ఎన్నిక**

కల్వకుర్తి జెడ్పీటీసీ భరత్‌కు జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ఎంపికకు సంబంధించి జిల్లాలోని ఎమ్మెల్యేలకు తలనొప్పిగా మారింది. భరత్‌ప్రసాద్‌కు జెడ్పీ చైర్మన్ పదవి ఇస్తే రానున్న అసెంబ్లీ ఎన్నికలపై తప్పకుండ ప్రభావం ఉంటుందన్న భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే కల్వకుర్తి, నాగర్‌కర్నూల్‌లో ఎమ్మెల్యేలు వర్సెస్ ఎమ్మెల్సీలు, కొల్లాపూర్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యే బీరం, మాజీ మంత్రి జూపల్లి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు ఉన్నాయి. తాజాగా జిల్లా పరిషత్ చైర్మన్‌గా భరత్‌కు అవకాశం రాకపోతే అచ్చంపేట నియోజకవర్గ అధికార పార్టీలో విభేదాలు మరింత తారస్థాయికి చేరే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలకు తలనొప్పిగా ఉన్న జిల్లా పరిషత్ చైర్మన్ పదవి భరత్‌కు ఇస్తారా లేక తమ పంతాన్ని నెగ్గించుకోవడానికి ప్రాధాన్యతనిస్తారా

–మిగతా2లో..

# గోడపై ఉన్న ఎమ్మెల్యే చిట్టెం చిత్రాన్ని తొలగించాలి..

## కమీషనర్ కు ఏబీవీపీ వినతిపత్రం..

**అమరచింత,డిసెంబర్ 21 ప్రభాతవార్త:** అమరచింత మున్సిపల్ కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత డా.బీ.ఆర్‌అంబేద్కర్ విగ్రహం వెనక ఉన్న ప్రభ/త్వ బాలికల ప్రాథమిక పాఠశాల గోడలపై మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి చిత్రాలను గోడపై తొలగించాలని అచలభారత విద్యా పరిత్ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా నాయకులు ఎం.వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల గోడలపై అధికార పార్టీకి చెందిన నాయకులు టీఆర్ఎస్ గులాబీ కలర్ గోడలకు వేసిన ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఫోటో వేయడం సరైన పద్ధతి కాదని తక్షణమే అధికారులు స్పందించి రాజకీయ నాయకుల ఫోటోలను తొలగించాలని ఆయన అధికారులను కోరారు.



ప్రభుత్వ పాఠశాల గోడలపై ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి చిత్రపటం



కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

# కొవిడ్ అలర్ట్..!

**పొంచి ఉన్న ఫోర్త్ వేవ్ ముప్పు**

**మళ్లీ మొదలైన కరోనా టెన్షన్**

**దేశంలోకే కొత్త వేరియంట్ ఒమిక్రామ్ బీఎఫ్ 7 వైరస్ నాలుగు కేసులు నమోదు**

**అప్రమత్తమైన కేంద్ర ప్రభుత్వం**

**నేడు కేంద్ర ఆరోగ్య శాఖ కీలక సమావేశం**




2లో

**ప్రపంచాన్ని కుదిపేసిన మహమ్మారి మళ్లీ కలవరపెడుతుందా..నిబంధనలు పాటించకుంటే అంతా అల్లకల్లోలం కావాల్సిందేనా..అప్రమత్తత లేకుంటే అందరూ మళ్లీ ఆందోళన చెందాల్సిందేనా..ఆదిలోనే వైరస్ వ్యాప్తికి కల్లెం వేయకుంటే కష్టాలు తప్పవా..బెడ్లు ఖాళీ లేక వరండాల్లోనే వైద్యం పొందిన పరిస్థితులు మళ్లీ ఉత్పన్నమవుతాయా..మాస్కులు ధరించి..సాంఘిక దూరం పాటించకుంటే మళ్లీ రెండేండ్ల కిందటి పరిస్థితులు చూడాల్సిందేనా అంటే అవును అనే అంటున్నాయి తాజా పరిస్థితులు.కొత్త వేరియంట్ కేసులు నమోదు అయిన దృష్ట్యా సర్కార్ అప్రమత్తమైనది. గురువారం కేంద్ర ఆరోగ్య శాఖ సమేవేశమై అమేరకు రాష్ట్రాలకు సూచనలు చేయనున్నది.**

*మహబూబ్‌నగర్ ప్రతినిధి, 21ప్రభాతవార్త:*

### ముప్పు పూర్తిగా తొలగలేదు..



కొవిడ్ ముప్పు పూర్తిగా తొలగలేదు. ఇంకా వైరస్ పొంచి ఉన్నది. వివిధ రకాల వేరియంట్లలో బయటకు వస్తునే ఉంటుంది. జాతరలు, వివిధ శుభకార్యాలకు వెళ్లినప్పుడు కొవిడ్ నిబంధనలు తప్పక పాటించాలి. గతంలా కాదు.. జిల్లా జనరల్ దవాఖానలో 500 బెడ్లతో ఆక్సిజన్ సౌకర్యం ఉన్నది. ఇప్పటికే మూడు వేవ్‌లను సమర్థవంతంగా ఎదుర్కున్నాం. ప్రస్తుతం వాతావరణ పరిస్థితుల వల్ల వైరస్ విస్తరించేందుకు అనుకూలంగా ఉన్నాయి. వైరస్ సోకకుండా ప్రజలే అప్రమత్తంగా ఉండాలి.

డాక్టర్ రాంకిషన్, సూపరింటెండెంట్, జిల్లా జనరల్ దవాఖాన మహబూబ్‌నగర్

# కాంగ్రెస్ పార్టీ బచావో..చిన్నారెడ్డి హఠావో..



ఏకవాఖ్య తీర్మానం చేస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న సోళీపూర్ రవన్న

**వనపర్తి నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ కొత్త వారికి కేటాయించాలి..**

**కార్యకర్తలను పట్టించుకోని మాజీ మంత్రి చిన్నారెడ్డి..**

**షాద్‌నగర్ లో వనపర్తి కాంగ్రెస్ సీనియర్ నేతల భేటీ..**

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 21 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ బచావో..చిన్నారెడ్డి హఠావో అనే నినాదంతో మాజీ మంత్రి చిన్నారెడ్డి వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసమ్మతి నేతలు బుధవారం షాద్‌నగర్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరుపున చిన్నారెడ్డి కి కాకుండా మరొక కొత్తవారి కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించాలని కోరుతూ సమావేశంలో ఏకవాఖ్య తీర్మానం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోళీపూర్ తీనేటి రవీందర్ రెడ్డి ప్రభాతవార్తతో మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలంటే మాజీ మంత్రి చిన్నారెడ్డికి కాంగ్రెస్ టికెట్ కేటాయించరాదని సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోరుతున్నట్లు తెలిపారు. వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరుపున మాజీ మంత్రి చిన్నారెడ్డి 9 సార్లు పోటీ చేయగా 4సార్లు మాత్రమే గెలిచారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా పోటీ చేసి మాజీ మంత్రిగా కొనసాగుతూ కనీసం కార్యకర్తలను పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. గతంలో జరిగిన 2014-18 ఎన్నికల్లో చిన్నారెడ్డి పోటీ చేసి తనకు చివరి ఎన్నికలుగా పేర్కొంటూ బరిలో నిలిచారని అన్నారు. 2021లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసి చివరి సారిగా ఎన్నికల్లో పాల్గొంటానని తెలిపినట్లు వివరించారు. ప్రతీసారి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను చివరి ఎన్నికలు అంటూ పేర్కొని సీనియర్ కాంగ్రెస్ నేతలను పట్టించుకోకుండా పార్టీలో కనీస గౌరవం లేకుండా చేస్తున్నారని అన్నారు. వనపర్తి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యేకు కొత్త వ్యక్తిని ప్రకటించాలని కోరుతున్నారని అన్నారు. మాజీ మంత్రి చిన్నారెడ్డి కి కాకుండా కొత్త వ్యక్తికి ఎవరికైనా టికెట్ కేటాయించాలని కోరారు. వనపర్తి నియోజకవర్గ పక్క నియోజకవర్గాలైన దేవరకద్ర, కొల్లాపూర్ నియోజకవర్గాల్లో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలకు ఉన్న విలువ కూడా వనపర్తి నియోజకవర్గంలోని సీనియర్ నాయకులకు లేదని అన్నారు. వనపర్తి నియోజకవర్గం నుండి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేస్తున్న మీటింగ్ లకు కార్యకర్తలను తరలించడానికి కూడా లేకుండా మాజీ మంత్రి చిన్నారెడ్డి చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను మోసం చేస్తూ చిన్నారెడ్డి తన పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు అందరు చిన్నారెడ్డిని తప్పిస్తేనే కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. మాజీ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ధనలక్ష్మీ మాట్లాడతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇతర నాయకులు ఎదగకుండా పార్టీని అప్రతిష్టపాలు చేస్తూ కార్యకర్తలను, నాయకులను దూరం చేస్తున్నారని ఆరోపించారు. చిన్నారెడ్డి ఒంటెద్దు పోకడలతో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అతడిని తప్పించాలని బలంగా కోరుతున్నారని అన్నారు. త్వరలోనే పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ని కలిసి వనపర్తి నియోజకవర్గంలో చిన్నారెడ్డి ని తప్పించాలని కోరుతామని అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. జనవరి 8న వనపర్తి నియోజకవర్గంలోని 5వేలమంది ముఖ్య కాంగ్రెస్ నాయకుల కార్యకర్తల సహకారంతో కాంగ్రెస్ బచావో చిన్నారెడ్డి హఠావో అని మరొక సమావేశం ఏర్పాటు చేసి అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. చిన్నారెడ్డి ని తప్పిస్తేనే వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుల ఎదుగుదలను చూసి ఓర్వలేని చిన్నారెడ్డి కి తగిన గుణపాఠం చెబుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు శంకర్ ప్రసాద్, రాష్ట్ర నాయకులు నాగన్ తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులరాలు ధనలక్ష్మీ, సోళీపూర్ రవన్న, మాజీ జడ్పీటీసీలు రమేష్ గౌడ్, పెద్దమందడి వేణుగోపాల్, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సతీష్ యాదవ్, రవి, రామకృష్ణా రెడ్డి, బాల్‌రెడ్డి, దేవుజ, సోళీపూర్ రవీందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

**వార్త విలేకరులు కావలెను**

ప్రముఖ తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో వివిధ మండలాలకు పనిచేయుటకు విలేకర్లు కావలెను.

**విలేకరులు కావాల్సిన ప్రాంతాలు**

**గద్వాల జిల్లా :** గద్వాల ప్రతినిధి, గద్వాల టౌన్,గద్వాల రూరల్,ధరూర్,గట్టు, వడ్డేపల్లి,రాజోలి,మానవపాడు,ఉండవెల్లి, అలంపూర్

**అర్హత :** ఇంటర్, డిగ్రీ తెలుగు భాషపై పట్టు, సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలి.

**ఇంటర్వ్యూ తేది:** తేదీ: 22.12.2022 (గురువారం) ఉదయం 11 గం.కు జిల్లావార్త కార్యాలయం, నేతాజీ చౌక్, వనపర్తి నందు ఇంటర్వ్యూకు హాజరు కాగలరు. కొండన్న యాదవ్

సెల్: 9948271112,7702532903,6281722519

## గర్భిణీలకు వరం కెసిఆర్ న్యూట్రిషన్ కిట్టు..

**వెల్దండ, డిసెంబరు 21 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం, విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో బుధవారం గర్భిణీలకు సీఎం కెసిఆర్ న్యూట్రిషన్ కిట్లను ఎంపిపి విజయ జైపాల్‌నాయక్,వైద్యాధికారిణి మౌనికతోపాటు కలిసి కిట్లను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాతా,శిశు సంరక్షణకు బిఆర్ఎస్ పార్టీ పెద్దపీట వేస్తుందని, ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచనలో న్యూట్రిషన్ కిట్లను గర్భిణీలకుపంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. గర్భిణీల ఆరోగ్యంపై దృష్టి సారించి రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణీల కోసం న్యూట్రిషన్ కిట్ ఎంతో ఉపయోగపడుతుందని ఈ పథకాన్ని గర్భిణీలందరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గర్భిణీలకు పౌష్టికాహారం అందించి వారిని ఆరోగ్యంగా తీర్చిదిద్దడమే కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ ప్రధాన ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి శాంతి గోపాల్‌నాయక్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ భాస్కర్‌రావు, ఎంపిటిసి గుత్తి వెంకటయ్య, సర్పంచ్‌లు రామకృష్ణ, శ్రీనునాయక్, రేవతి, నాయకులు హల్లీ, ఆనంద్, కాదురాం, రాజుయాదవ్, తానిష్, దేవేందర్, శేఖర్, వైద్యులు విప్లవ, పవన్‌తో పాటు వైద్య సిబ్బంది ఉన్నారు.



## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు

**దేవరకద్ర,డిసెంబరు21 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు బుధవారం 31 కింటాళ్ళ సోనాధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ సోన ధాన్యానికి అత్యధికంగా రూ.2334 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.2303 ధర పలికింది. అలాగే 6 కింటాళ్ళ హంస ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ హంస ధాన్యానికి అత్యదికంగా రూ.1910 ధర పలికింది. అతితక్కువగా కూడ అంతే ధర పలికింది. అలాగే 3 కింటాళ్ళ కందులను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. కింటాల్ కందులకు అత్యధికంగా రూ.6789 ధర పలికింది. అతితక్కువగా కూడ అంతే ధర పలికింది. 32 కింటాళ్ళ ఉల్లిని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అతిఎక్కువగా కింటాల్ ఉల్లికి రూ.1610 ధర పలికింది. అతితక్కువగా రూ.910 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## మన్యంకొండలో లైటింగ్‌రోడ్డు నిర్మాణం కోసం సర్వే

**దేవరకద్ర,డిసెంబరు 21 ప్రభాతవార్త:** జిల్లాలో పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం వద్ద బుధవారం 4 లైన్ల సెంటర్ లైటింగ్‌తో కూడుకొన్న రోడ్డు నిర్మాణం పనుల కోసం సర్వే నిర్వహించారు. దేవస్థానంలో జరుగతున్న అభివృద్ధి పనులలో భాగంగా దేవస్థానం స్టేజి నుండి మద్యకమాన్ వరకు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రత్యేక చొరవతో ఈ రోడ్డును నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా రోడ్డు లెవెల్స్,అలైన్‌మెంట్ సర్వే చేశారు. అలాగే అక్కడున్న చెట్లను,విధ్యుత్ స్థంబాలను తొలగించడానికి మార్కవుట్ చేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,పంచాయతీరాజ్ శాఖ డీఇ విష్ణు,ఏఈ సత్యకృష్ణ,విధ్యుత్‌శాఖ ఏఈ షకీల్‌లతో పాటు పాలకమండలి సభ్యుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## క్రైస్తవసోదరులకు దుస్తులను పంపిణీచేసిన యంపీపీ

**దేవరకద్ర,డిసెంబరు 21 ప్రభాతవార్త:** దేవరకద్ర యంపీడీఓ కార్యాలయంలో బుధవారం క్రైస్తవసోదరులకు యంపీపీ కెంగూరి రమా శ్రీకాంత్‌యాదవ్ దుస్తులను పంపిణీ చేశారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా వాటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్రైస్తవసోదరులకు యంపీపీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యంపీపీ కెంగూరి రమా శ్రీకాంత్ యాదవ్‌తో పాటు టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టినరసింహ్మారెడ్డి,యంపీడిఓ శ్రీనివాస్, తహశీల్దార్ జ్యోతి,శివానంద్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి

**వెల్దండ,డిసెంబరు 21 ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు చౌదర్‌పల్లి ఎంపిటిసి మోతిలాల్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని పల్గుతండాలో మండల పరిషత్ అభివృద్ధి నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ బక్యనాయక్ భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రజలు ఆశించిన మేరకు రోడ్ల నిర్మాణంతో పాటు ఇతర ప్రజాసంక్షేమ పథకాలు అమలుపర్చి గ్రామాలు, తండాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానన్నారు. నాయకులు గోపాల్‌నాయక్,రమేష్‌నాయక్, దేవునాయక్, లాలు, శివనాయక్ తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాతకు వెన్నుదన్నుగా ముఖ్యమంత్రి కెసిఆర్

**వెల్దండ,డిసెంబరు 21 ప్రభాతవార్త :** సమైక్య పాలనలో పంట పెట్టుబడి కోసం అన్నదాతలు వడ్డి వ్యాపారులను ఆశ్రయించి అప్పులపాలయ్యేవారని రైతుల అవసరాన్ని గుర్తించి ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నదాతకు అండగా నిలిచారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు,గ్రామ సర్పంచ్ యెన్న భూపతిరెడ్డి అన్నారు. విలేఖరుల సమావేశంలో ఎంపిపి విజయ జైపాల్ నాయక్, భాస్కర్‌రావుతో కలిసి భూపతిరెడ్డి మాట్లాడుతూ సాగుకోసం అన్నదాతలు ఎన్నో వ్యయప్రసాయాలు పడేవారని వారి ఇబ్బందులను గుర్తించి ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుబంధు పథకం ప్రవేశపెట్టి అన్నదాతకు అండగా నిలుస్తున్నారన్నారు. సకాలంలో పంట పెట్టుబడి అందిస్తున్న కెసిఆర్‌ను అందరు హర్షిస్తున్నారని తెలిపారు. సాగు సమయంలో విత్తనాలు, ఎరువులు, పురుగు మందు ల సాయం కోసం తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న రైతుసాయం పెట్టుబడిని రైతులు వినియోగిం చుకోవాలని, ఈనెల 28నుండి రైతు ఖాతాల్లో రైతుబంధు జమవుతున్నట్లు ముఖ్యమంత్రి ప్రక టించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి శాంతిగోపాల్‌నాయక్, ఎం పిటిసి వెంకటయ్య, సర్పంచ్ శ్రీనునాయక్, నాయకులు హల్లీ, రాజు, తిరుమల్‌రావు, దేవేందర్, శేఖర్, నిజామొద్దిన్, పర్వతాలుతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## పాతపల్లె హన్మప్ప ఉత్సవాలు ప్రారంభం

**దేవరకద్ర,డిసెంబరు 21 ప్రభాతవార్త:** దేవరకద్రలో బుధవారం సాయంత్రం పాతపల్లె హన్మప్ప ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ప్రతి ఏడాది స్వామి వారి ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీ వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ స్వామి వారి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామి వారి పల్లకిసేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కురుమ వాడనుండి శోభాయమానంగా అలంకరించిన పల్లకిలో జగ్గన్నవ్యవసాయబావి సమీపంలోని స్వామి వారి సమాధి వరకు ఈ పల్లకిసేవ నిర్వహించారు. డోలు వాయిద్యాలు,భక్తుల హరినామశ్చరణల మద్య ఈ పల్లకిసేవ ముందుకు కదిలింది. ఈ కార్యక్రమంలో నిర్వహకులతో పాటు స్థానిక కురుమయాదవలు,భక్తులు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



## మనోహరన్న ఆర్థిక సహాయం

**గండీడ్,డిసెంబరు 21 ప్రభాతవార్త :** గండీడ్ మండలం బల్సురగొండ గ్రామానికి చెందిన కావలి పెద్ద పెంటన్న అనారోగ్యంతో మృతిచెందారు. బుధవారం విషయం తెలుసుకున్న డిసిసిబి ఛైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులకు తక్షణ సహాయం నిమిత్తం రూ. 50 వేలు అందజేశారు.



# సైబర్ నేరలపై గ్రామాల్లో విస్తృతంగా అవగాహన

**అత్యాశతో సైబర్ నేరాలకు బలి అవుతున్నారు.**
**తెలంగాణ లో ప్రథమంగా టీ4సీ ఏర్పాటు..**
**పోలీసు స్టేషన్‌లో నేరాల సంఖ్య తగ్గుదల..**
**పోలీస్ స్టేషన్ తనిఖీలో**
**రికార్డుల పరిశీలన:డీఎస్పీ ఆనంద్‌రెడ్డి**

**ఖిల్లాఘణపురం,డిసెంబర్ 21 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను బుధవారం డీఎస్పీ పి.ఆనంద్‌రెడ్డి వార్షిక తనిఖీల్లో భాగంగా రికార్డులను పరిశీలించారు. ప్రజలు అత్యాశకు పోయి సైబర్ నేరాలకు బలిఅవుతున్నారని డీఎస్పీఆనంద్‌రెడ్డి ఆకాంక్షించారు. ఎస్సై వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో డీఎస్పీకి పోలీస్ స్టేషప్ ఆవరణలో ఉన్న పాత ద్విచక్ర వాహనాలు కోర్టు వారి ఆదేశాలతో వాహన యజమానులకు అందించాలని అన్నారు. వాహనాలు అవసరం లేకుంటే రాతపూర్వకంగా రాయించుకుని వాహనాలను యజమానుల అనుమతితో స్క్రాప్ కింద అమ్మివేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న పోలీస్ క్వార్టర్స్‌ను పరిశీలించి మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తేవాలని ఆకాంక్షించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న మినీ పార్కు నందనవనంలా ఉందని ఆనందం వ్యక్తం చేశారు, నందనవనంలోని పూల మొక్కలను పండ్ల మొక్కలను పరిశీలించారు. అనంతరం స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి నీరు పోసి మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. మొక్కలు విస్తృతంగా నాటి పచ్చదనాన్ని పెంపొందించి పర్యావరణ రక్షణ పెంనొందించాలని సూచించారు. అనంతరం డీఎస్పీ ఆనంద్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సామాన్య ప్రజానీకం ఉద్యోగులు అత్యాశతో లింకుల ద్వారా లాటరీలు బహుమతులు పొందుతామని సైబర్ నేరగాళ్ల మాటలు నమ్మి అత్యాశతో బ్యాంకు ఖాతాలోని సొమ్మును సైబర్ నేరగాళ్ల ఖాతాల్లోకి మళ్లీస్తున్నారని తెలిపారు. సైబర్ నేరలపై గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. సైబర్ క్రైమ్‌కు గురైతే 1930 నెంబర్ కు కాల్ చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రథమంగా టీ4సీ తెలంగాణ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ ఏర్పాటు చేసి సైబర్ నేరగాళ్ల ఉచ్చు నుండి ప్రజలను కాపడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. మొబైల్ ఫోన్ నెంబర్ల ద్వారా సైబర్ నేరగాలని గుర్తించి వారిని అరెస్టు చేసి నెట్వర్క్ సహాయంతో ఇతరులకు పంపిన అమౌంట్‌ను హోల్డ్‌లో ఉంచి అనంతరం మోసపోయిన వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని అన్నారు. ఇతర రాష్ట్రాల నుండే అత్యధికంగా సైబర్ నేరగాళుల నేరాలకు పాల్పడుతున్నారని వారిని గుర్తించడంలో కొంత ఆలస్యం అవుతున్న మాట నిజమేనని అన్నారు. సైబర్ నేరగాల ఉచ్చులో పడకుండా ప్రజలు అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ లింకులను ఓపెన్ చేయరాదని అన్నారు. లోన్‌యాప్ ల నుండి యువత ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారని అన్నారు. లోప్‌యాప్ ద్వారా ఈ మధ్యకాలంలో కొత్తకోటలో యువకుడు ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. సైబర్ నేరాలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని అన్నారు. మహిళల పట్ల, అమ్మాయిల పట్ల లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవిస్తే కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు. గంజాయి, డ్రగ్స్ వినియోగించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచుతున్నామని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి గురించి పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. మైనర్ బాలికలు సెల్‌పోన్ ల వల్ల ప్రేమ అనే ఆకర్షణకు లోనై ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చిన్న వయసులో బాలికలకు పెళ్ళిళ్లు చేసుకొని అవగాహన లేమితో కష్టాలు కొని తెచ్చుకుంటున్నారని గుర్తు చేశారు. గ్రామాల్లో సైబర్ నేరాలపై, బాల్యవివాహాలపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రతి శనివారం విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. గతంలో కంటే నేరాల సంఖ్య తగ్గుముఖం పడుతుందని తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో రికార్డుల నిర్వహణ క్రమ పద్దతిలో జరగాలని అన్నారు. పోలీస్ స్టేషన్ లోని గదులను పరిశీలించి పోలీస్ సిబ్బందికి డీఎస్పీ పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణ పరిశుభ్రతపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ వెంకటేష్ గౌడ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సీజ్ చేసిన వాహనాల రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ ఆనంద్ రెడ్డి



పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటుతున్న డీఎస్పీ ఆనంద్ రెడ్డి

# గ్రామాభివృద్ధికి ప్రభుత్వం కృషి..!

**- యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్ - పెద్దరాజమూర్‌లో సిసిరోడ్డు పనులు ప్రారంభం**

**దేవరకద్ర,డిసెంబరు 21 ప్రభాతవార్త:** గ్రామాభివృద్ధికి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్ అన్నారు. దేవరకద్ర మండలం పెద్దరాజమూర్‌లో దాదాపు రూ.12 లక్షలతో చేపట్టే సిసిరోడ్డు పనులను బుధవారం ప్రారంహించారు. ఈ కార్యక్రమానికి టీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కుర్వ శ్రీకాంత్‌యాదవ్‌తో కలసి యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి యంపీపి ప్రసంగించారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి పనులను టీఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. అన్ని రంగాల అభివృద్ధికి అహర్నిషలు పాటు పడుతుందన్నారు. సాగు,తాగు నీటితో పాటు గ్రామాభివృద్ధికి కూడ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అందుకే గ్రామాలు అభివృద్ధి వైపు పరుగులు తీస్తున్నాయన్నారు. అభివృద్ధే లక్ష్యంగా పెట్టుకొని ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో మండలంలో అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల అనంతరం సిసి రోడ్డుపనులను యంపీపీ స్థానిక నాయకులతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కుర్వ శ్రీకాంత్ యాదవ్‌తో పాటు నాగారం పిఏసిఎస్ చైర్మెన్ రవీందర్‌రెడ్డి,సర్పంచ్ పుష్పమ్మ,నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి,చక్రపాణి,మైబు,బాలరాజు, కృష్ణయ్య,అనంతయ్య,మాధవులు,గ్రామ నాయకులు,కార్యకర్తలు,గ్రామస్థులు,యవకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



ఎద్దరాజమూర్‌లో సిసి రోడ్డుపనులను ప్రారంభిస్తున్న యంపీపీ

# రైతుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తా..

**వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బాలీశ్వర్ రెడ్డి**

**ఖిల్లాఘణపురం,డిసెంబర్ 21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని సోళీపూర్ గ్రామంలో బుధవారం వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బాలీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డుకు వచ్చే రైతుల సౌకర్యార్థం అందుబాటులో ఉండి రైతుల సమస్యల పరిష్కారానికి తమ వంతు పాత్ర పోషిస్తామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల అభివృద్ధికి పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినట్లు గుర్తు చేశారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా తెలంగాణ ప్రభుత్వ హయంలో రైతులకు గుర్తింపు లభిస్తుందని అన్నారు. వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ కొచ్చే ధాన్యానికి మద్దతు ధర లభించేలా ప్రత్యేక చర్యలు చేపడతామని అన్నారు. అనంతరం మండల రైతుబంధు సమితి అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, మండల దళిత నాయకులు నూతన వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బాలీశ్వర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు సమితి అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మణిగిళ్ల దానయ్య, మండల ఎస్సీ నాయకులు గుడిసె శేఖర్, మణిగిల్ల యాదయ్య, గౌరీపాక లక్ష్మయ్య, మల్లేష్, బాగన్న, రమేష్, తిరుపతయ్య, వెంకటస్వామి, చంద్రయ్య, చెన్నయ్య, ఆంజనేయులు, శామ్యూల్, నాగన్న, నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ మార్కెట్ కమిటీ
వైస్ చైర్మెన్ బాలీశ్వర్ రెడ్డిని సన్మానిస్తున్న వెంకటేశ్వర్ రావు

# ప్రజలకిచ్చిన హామీలన్ని భేషరతుగా అమలు చేయాలి

**సిపిఐ మండల కార్యదర్శి కృష్ణాజీ డిమాండ్**

**బిజినేపల్లి, డిసెంబరు 21 ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల ముందు టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీలన్ని భేషరతుగా అమలు చేయాలని మండల సిపిఐ కార్యదర్శి కృష్ణాజీ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు బుధవారం రాష్ట్ర సిపిఐ సమితి పిలుపు మేరకు నిరసన కార్యక్రమం చేపట్టి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటి తహసిల్దార్ రాజ్‌కుమార్‌కు అందజేసి మాట్లాడారు. రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమవడంతో నిరుపేదల బతుకులు దారుణంగా తయారయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన అనేక వాగ్దానాలను నాలుగైదేండ్లయినా నేటికి అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. అర్హత కలిగిన అందరికి సొంత జాగాలో ఇల్లు నిర్మాణానికి రూ. 5 లక్షలు తక్షణమే ఇవ్వాలన్నారు. లక్ష రూపాయల రుణమాఫీ, 57 సంవత్సరాలు పూర్తయిన వారందరికి తక్షణమే పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నూతన రేషన్ కార్డులు, దళితబంధు,ఇళ్ల స్థలాలు అర్హత కలిగిన వారికి ఇవ్వాలన్నారు. ఎస్సీ,ఎస్టీ, బిసి మైనార్టీ కార్పోరేషన్ల ద్వారా స్వయం ఉపాధి పథకాలకు చెల్లించవలసిన నిధులను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. నిరసన వ్యక్తం చేసిన వారిలో సిపిఐ జిల్లా సమితి నాయకులు ఈర్ల చంద్రమౌళి, మంగపేట శ్రీనివాసులు, ఆంజనేయులు, కార్యకర్తలు ఉన్నారు.



బిజినేపల్లి డిప్యూటి తహసిల్దార్ రాజ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేస్తున్న మండల సిపిఐ నాయకులు

## ఉత్కంఠకు తెర..!

**మొదటి తరువాయి భాగం...**

అన్న అంశంపై సర్వత్రా చర్చలు జరుగుతున్నాయి.

**ప్రగతి భవన్‌కు జిల్లా ఎమ్మెల్యేలు**

జిల్లా కేంద్రంలో నేడు జరగనున్న జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నికకు సంబంధించి అధినేత సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ జిల్లా ఎమ్మెల్యేలను ప్రగతి భవన్‌కు పిలిపించారు. సీల్డ్ కవర్‌లో జిల్లా పరిషత్ చైర్మన్ పేరు పంపారని ఓ ఎమ్మెల్యే పేర్కొన్నారు. సీల్డ్ కవర్‌లో ఉన్న అభ్యర్థి మాత్రమే ఎన్నికల్లో నామినేషన్ వేయాల్సి ఉంటుందని కేసీఆర్, కేటీఆర్‌లు సూచినట్లు తెలిసింది. మొదట్లో అచ్చంపేట, జిల్లా కేంద్రానికి చెందిన ఎమ్మెల్యేలు కొంత వరకు భరత్‌ప్రసాద్‌కు జెడ్పీ చైర్మన్ ఇవ్వడం విషయంలో వ్యతిరేక భావం ఉన్నప్పటికి అధిష్టానం సూచనలతో సర్ధుకుపోతున్నట్లు రాజకీయ వర్గాల ద్వారా తెలిసింది. జిల్లా ఎమ్మెల్యేలకు అధిష్టానం క్లీయరెన్స్ ఇవ్వడంతో దాదాపు జెడ్పీ చైర్మన్ పీఠం భరత్ ప్రసాద్‌కు దక్కనట్ల విశ్వసనీయ సమాచారం. గత 15 రోజులుగా జరిగిన జిల్లా పరిషత్ ఎన్నికల ఎపిసోడ్‌లో సందిగ్ధత నెలకొన్నప్పటికి బుధవారంతో ఎపిసోడ్‌కు తెరపడినట్లైంది. ఏదీ ఏమైనప్పటికి విద్యావంతుడైన భరత ప్రసాద్‌కు జెడ్పీ చైర్మన్ పదవిని ఇచ్చే విషయంలో అధిష్ఠానం నిర్ణయం తీసుకోవడం రాజకీయ వర్గాల్లో జరుగుతున్న చర్చకు తెరపడినట్లైంది. బీఆర్ఎస్ పార్టీపై ప్రతిపక్షాల్లో జరుగుతున్న చర్చల్లో పులిస్టాప్ పడింది. గురువారం నిర్వహించే జిల్లా పరిషత్ ఎన్నికల్లో భరత్‌ప్రసాద్ జెడ్పీ పీఠంపై కూర్చోవడం ఖాయమైనట్లు రాజకీయ వర్గాలు భావిసున్నాయి. గురువారం మెడికల్ కళాశాలలోని అడిటోరియంలో జెడ్పీ చైర్మన్ ఎన్నికల ఏర్పాట్లను ఎన్నికల అధికారులు పూర్తి చేసినట్లు సమాచారం.

## గ్రామ గౌడసంక్షేమ సంఘం కమిటి ఎన్నిక

**వెల్దండ,డిసెంబరు 21 ప్రభాతవార్త :** మండల పరిధిలోని అజిలాపురం గ్రామ గౌడ సంక్షేమ సంఘం నూతన కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా పెద్దయ్య, ప్రచార కార్యదర్శిగా శేఖర్, కోశాధికారిగా శివలింగం, సహాయ కార్యదర్శిగా వెంకటేష్, రమేష్‌గౌడ్, గౌరవాధ్యక్షులుగా మల్లయ్య, సత్తయ్యతో పాటు మరికొందరిని కమిటి సభ్యులుగా ఎన్నుకున్నారు. నూత న కమిటి సభ్యులను శాలువాలతో సన్మానించారు.



## ఘనంగా అయ్యప్పస్వాముల ఇరుముడి..

**బిజినేపల్లి,డిసెంబరు 21 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం అయ్యప్ప మాల ధారణ స్వాముల ఇరుముడి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. 36 మంది స్వాములు ఇరుముడి కట్టుకుని శబరిమలై అయ్యప్పస్వామి దర్శనానికి బయలుదేరి వెళ్లారు. అంతకు ముందు అయ్యప్పస్వామి ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి స్వాములు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులందరికి ఆలయ కమిటి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**గండీడ్,డిసెంబరు 21 ప్రభాతవార్త :** గండీడ్ మండలం వెన్నచెడ్ గ్రామంలో బుధవారం కీ.శే. మైసగాళ్ల మంగమ్మ మృతి చెందారు. మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ తుప్పలి అశోక్‌కుమార్ ఎసిఎఫ్ (అంబేద్కర్ చేయూత ఫౌండేషన్)ఛైర్మన్ ఆర్థిక సహాయం అందజేశారు. ఆయనతో పాటు మండల అంబేద్కర్ సంఘాల నాయకులు గుముడాల చెన్నమ్మ మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు, గొండాల రేణుక దశరథ, ఎంపిటిసి వెన్నచెడ్, దొడ్డెరాములు, వడ్ల అర్జున్, కామి కిష్టయ్య, కామి వెంకట్‌రాములు, జాంగిరి బాల్‌రాజ్, లక్కగాళ్ల గోవింద్, వారి కుటుంబానిక ఆర్థిక భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎసిఎఫ్ మెంబర్లు పాల్గొన్నారు.

# కోవిడ్ అలర్ట్..!

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, 21ప్రభాతవార్త:** మానవ జీవితాన్ని చిన్నాభిన్నం చేసి..ప్రాణాలతో చెలగాటం ఆడి..బతుకు జీవుడా అంటూ కన్నీళ్లు పెట్టి ఇప్పుడిప్పుడే కొవిడ్ నుంచి బయటపడుతున్నామనుకునేలోపే మళ్లీ బాంబ్ పేలిన వార్త వెలుగుచూసింది. రాష్ట్రంలో బుధవారం నాలుగు కరోనా కొత్త కేసులు నమోదు కావడంతో మళ్లీ భయం మొదలైంది. కేసులు జీరో కావడంతో షరా మాములే. మాస్కులు లేవు, భౌతిక దూరం లేదు..శానిటైజేషన్ అసలే లేదు అన్నట్లు మారింది. ఈ క్రమంలో దేశంలోకి కొత్త వేరియంట్ రావడంతో మళ్లీ టెన్షన్ ప్రారంభమైంది. ఒమిక్రామ్ బీఎఫ్ 7 వైరస్‌ను దేశంలో నలుగురికి గుర్తించడంతో ఎయిర్‌పోర్ట్‌లను అలర్ట్ చేసింది. విదేశాల నుంచి వచ్చే వారిపై నిఘా పెంచింది. కొవిడ్ పరీక్షలు జరిపాకే అనుమతి ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నది. ఈ మేరకు కొత్తగా నిబంధనలు జారీ చేయనున్నది.

**చైనాలో వైరస్ విజృంభణ**

చైనాలో కరోనా మళ్లీ కోరలు చాస్తున్నది. రోజుకు వేలాదిగా కేసులు నమోదు అవుతున్నాయి. రానున్న 3నెలల్లో 60శాతం జనాభాకు కొవిడ్ వ్యాప్తి చెందుతుందని , ప్రపంచ జనాభాలో 10శాతం మందికి కొవిడ్ వైరస్ సోకే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మరణాలు కూడా లక్షల్లో ఉండే అవకాశం ఉందని చెబుతున్నారు. దీంతో ఇప్పుడిప్పుడే కొవిడ్ సంక్షోభం నుంచి బయటపడుతున్న మానవాళికి చైనా మరో టెన్షన్ పెడుతున్నది. ఇదిలా ఉండగా ప్రస్తుతం కూడా కొవిడ్ మరణాలు ఎక్కువగా నమోదు అవుతున్నా వివరాలు పూర్తి స్థాయిలో వెల్లడించడం లేదని అక్కడి మీడియా చెబుతున్నది.

**శుభాకార్యాలు..జాతరలో ముప్పు**

ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో వివిధ శుభాకార్యాలతోపాటు, జాతరలు చాలా వరకు ఉన్నాయి. దీంతో జనాలు గుమిగూడే అవకాశం ఉండడంతో వైరస్ వ్యాప్తికి ఎక్కువగా అవకాశం ఉన్నది. గతంలో కొవిడ్ సమయంలో పరిమిత సంఖ్యలో ఫంక్షన్లు నిర్వహించుకున్న పరిస్థితులు చూశాం. రోజులకు రోజులు రేషన్ కోసం ఇబ్బందులు పడ్డాం. కూరగాయలు కొనడానికి కూడా ఉదయం గంటలోపే అనుమతి పొంది అవస్థలు పడ్డాం. అలాంటి పరిస్థితులు మళ్లీ రాకుడదు అంటే ఎవరికి వారు జాగ్రత్తలు పాటించడమే శ్రీరామ రక్ష అంటున్నారు నిపుణులు.

**కేంద్రం అలర్ట్**

చైనాలో కేసులు వేలాదిగా పెరుగుతుండడం మరణాలు అదే స్థాయిలో నమోదు కావడం...దేశంలో కూడా సుమారు 100కు పైగా కొత్త కేసులు నమోదు కావడంతో కేంద్రం ప్రభుత్వం అప్రమత్తమైనది. ఇప్పటికే రాష్ట్రాలకు కీలక సూచనలు చేసింది. దేశంలో కేసులు అదుపులోనే ఉన్నాయంటూనే కొవిడ్ నిబంధనలు పాటించాలంటూ చెబుతున్నది. కొత్త వేరియంట్లను గుర్తించాలని ఆదేశాలు జారీ చేసింది. భారత్‌కు ఫోర్త్ వేవ్ ముప్పు పొంచి ఉందని కేంద్రం ఆరోగ్య శాఖ హెచ్చరించింది. దీంతో కేంద్ర ఆరోగ్య శాఖ గురువారం సమావేశం కానున్నది. ఈమేరకు రాష్ట్రాలకు కూడా పలు సూచనలు జారీ చేయనున్నట్లు సమాచారం.

**ఇప్పటి నుంచే జాగ్రత్తలు పాటిద్దాం..**



భారత్‌లోకి కొత్త వేరియంట్ ఎంటర్ అయిందంటే భయం మొదలైంది. ఇంతకముందులా కాకుండా ముందుగానే నిబంధనలు పాటిద్దాం. కొవిడ్ కేసులు నమోదు కావడం లేదని తెలిసి జనాలు విచ్చలవిడిగా జీవిస్తున్నారు. కనీసం నిబంధనలు పాటించడం లేదు. ఇది సరైన పద్ధతి కాదు. కనీసం పంక్షన్లకు వెళ్లినప్పుడు, జనాలు ఎక్కువగా ఉంటే ప్రాంతాలకు వెళ్లినప్పుడు మాస్క్ పెట్టుకోవాలి. భౌతిక దూరం పాటించాలి. చేతులు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి.

**అమరేంద్రసాగర్,**
**ఉపాధ్యాయుడు, చిన్నరేవల్లి, బాలానగర్ మండలం**

# నిర్ణయించిన ధరల కంటే ఎక్కువ వసూలు చేయకూడదు

**● వస్తువు నాణ్యత కలిగి ఉందో లేదో తెలుసుకోవాలి ● వినియోగదారుడు తప్పనిసరిగా బిల్లులను తీసుకోవాలి: జిల్లా అదనపు కలెక్టర్ పద్మజారాణి**



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ పద్మజారాణి


సమావేశానికి హాజరైన అధికారులు

**మహబూబ్‌నగర్ బ్యూరో (నారాయణపేట), డిసెంబరు21 ప్రభాతవార్త :** జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా మంగళవారం ఉదయం నిర్వహించిన సమావేశంలో నిర్ణయించిన ధరకంటే ఎక్కువ ధరలో వినియోగించరాదని జిల్లా అదనపు కలెక్టర్ పద్మజారాణి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంస్థలు ప్రతి వస్తువుకు ఒకరేటు నిర్ధారణ చేస్తారు, ఆ వస్తువు పైన ఉన్న ఎమ్మార్పీ రేటు కంటే ఎక్కువ వసూలు చేస్తే అడగాల్సిన బాధ్యత ప్రజలకు ఎంతైనా ఉందని, వస్తువు నాణ్యత కలిగి ఉందో లేదో తెలుసుకోవాలని సూచించారు. నిర్ణయించిన ధరల కంటే ఎక్కువ వసూలు చేయకూడదని వినియోగదారులకు ఒక వ్యాపారి ఒక వస్తువు ధర కంటే ఎక్కువగా వసూలు చేస్తే కనుక అది గమనించి ఎమ్మార్పీ రేటుకు మనం అడగాలన్నారు. ఫర్టిలైజ్ దుకాణాలలో విత్తనాలు నాణ్యత ఉందా లేదా తెలుసుకోవాలన్నారు. తప్పనిసరిగా వినియోగదారుడు బిల్లులను తీసుకోవాలన్నారు. బస్టాండ్ పరిధిలోని షాప్స్‌లో ఎమ్మార్పీ రేటుకంటే ఎక్కువ తీసుకుంటే చర్య తీసుకోవాలని, కిరాణా షాప్‌గాని మెడికల్ షాపుగాని, గోల్డ్ షాపుగాని, ఫర్టిలైజర్ షాపుగాని సరైన రేటుకు ఇస్తున్నారా అని గమనించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వస్తువు ఎప్పుడు తయారు చేశారు దానిపై తేదీ చూడాలని మన నిత్యావసర వస్తువులలో నూనెగాని, బియ్యంగాని, ప్రతి వస్తువులలో కల్తి వస్తుంది. అలాంటివి జరగకుండా చూసుకోవాలని, వివిధ ఉత్పత్తుల నుండి మార్కెట్ దోపిడిజరగకుండా చర్యలుతీసుకోవాలన్నారు. వినియోగదారులను రక్షించడానికి ప్రజలకు అవగాహన కల్పించడం ఎంతైనా అవసరమన్నారు. సమావేశంలో సివిల్ సప్లయ్ అధికారి శివప్రసాద్, వ్యవసాయ అధికారి జాన్‌సుధాకర్, సీఈఓ జ్యోతి, డిఆర్‌డిఓ గోపాల్‌నాయక్, సభ్యులు, స్వచ్ఛద సంస్థల సభ్యులు హాజమ్మ, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## 57 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత


పోలీసులు పట్టుకున్న పీడీఎస్ రేషన్ బియ్యం వాహనం

**శ్రీరంగాపూర్, డిసెంబర్ 21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెంకటాపురం ఎక్స్ రోడ్‌లో బుధవారం పీడీఎస్ బియ్యం పోలీసులు పట్టుకున్నారు. శ్రీరంగాపురం ఎస్ఐ కేటి మల్లేష్ తెలిపిన వివరాలిలా బుధవారం తెల్లవారు జామున గద్వాల నుండి కొల్లాపూర్ వైపు అశోక్ లేలాండ్ ట్రాలీ వాహనంలో పీడీఎస్ బియ్యం వస్తున్నాయని వచ్చిన సమాచారం మేరకు స్థానిక ఎస్ఐ కేటీ మల్లేష్, ఏఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి, స్టాఫ్ మధు, రవిలు వెంటనే వెంకటాపురం ఎక్స్ రోడ్డు దగ్గరికి వెళ్లి అక్కడకాపు కాసిపెబ్బేరు రోడ్ నుండి కొల్లాపూర్ రోడ్డు వైపు వస్తున్న టీఎస్ 08 సీఎన్ టీ/ఆర్ 8664 వాహనం ఆపి తనీఖీ చేయగా అందులో 57 క్వింటాళ్ల పీడీఎస్ రైస్ ఉన్నట్లు గుర్తించి అట్టి వాహనం డ్రైవర్ కం ఓనర్ వీరబాబు తండ్రి శేషన్న, గణేష్ లను శ్రీరంగాపురం పోలీసు స్టేషన్ కు తరలించి ఎంఫోర్స్‌మెంట్ అధికారి ఫరీదా బేగంకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి పంచనామా నిర్వహించి వీరబాబు (30)పూడూరు గ్రామంగద్వాల్ జిల్లా, గణేష్(23) రంగాపూర్ గ్రామం పెబ్బేరు మండలం వారి పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## గర్భిణులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ



**ఉప్పునుంతల, డిసెంబరు 21 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, వైద్యశాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమం బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రారంభిం చారు. వైద్యాధికారి డా. తారాసింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పంపిణీ కార్యక్రమం ఎంపిపి అరుణా నర్సింహారెడ్డి, స్థానిక సర్పంచ్ కట్ట సరితానంతరెడ్డిల చేతుల మీదుగా 54 మంది గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్లు పంపి ణీ చేశారు. కార్యక్రమంలోవారితో పాటు వైద్యాధికారి డా. తారాసింగ్, డా. నందిని, ఫార్మాసిస్టు శ్రీనివాసులు, సూపర్‌వైజర్లు ప్రభావతి, శంకరమ్మ, రమేష్, సుధాకర్, శ్రీను, నజీర్, ఎఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దమ్ము చేయకుండా నేరుగా విత్తుకునే వరి సాగుపై అవగాహన


రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**ఉప్పునుంతల, డిసెంబరు 21 ప్రభాతవార్త :** దమ్ము చేసుకోకుండా నేరుగా విత్తుకునే వరిసాగుపై బుధవారం మండల కేంద్రమైన ఉప్పునుతల కొత్తపెద్ద జంగిరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో రైతులకు అవగాహన కల్పించారు. దమ్ము చేయకుండా నేరుగావిత్తుకునే వరిసాగుతో కూలీల సమస్య తొలగిపోతుందని, నీటిని ఆదా చేసుకునేందుకు వీలుంటుందని కలుపు మొక్కలు ఎక్కువగా ఉండవని ఆ విధానంతో వరిసాగుతో తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందవచ్చన్నారు. నారుమళ్ల ఏర్పాటు చేసుకుని నారుపోసి విత్తుకునే పద్ధతికన్నా ఈపద్దతి ద్వారా సాగుచేసుకుంటే అధికలాభాలు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో అచ్చంపేట వ్యవసాయ సంచాలకులు చంద్రశేఖర్, వ్యవసాయ శాఖ అధికారిణి సునిత, విస్తీర్ణాధికారిణి మంజుల, రైతులు కొత్తపెద్దజంగిరెడ్డి, మాజీసర్పంచ్ లింగమయ్య, కదిరెకృష్ణయ్య, వెంకటయ్య గౌడ్, మల్లారెడ్డి, నర్సింహారెడ్డి, మెడమోని బాల్‌రాం పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఇద్దరు యువకుల మృతి

**కన్ననూరులో టీడీపీ సీనియర్ కార్యకర్త ముష్టి బాలరాజు**
**దొడగుంటపల్లిలో రాజశేఖర్ హఠాన్మరణం**
**శోకసంద్రంలో ఇరు కుటుంబాలకు, బంధుమిత్రులు**


గుండె పోటుతో మృతి చెందిన ముష్టిబాలరాజు


గుండె పోటుతో మృతి చెందిన రాజశేఖర్

**పెద్దమందడి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:** చిన్న తనంలోనే గుండెపోటుతో హఠాన్మరణం చెందడంతో ఒక్కసారిగా ఆ కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. రెక్కాడితే గాని డొక్కాడని పేదరికంలో కుటుంబానికి అన్ని తానై చూసుకునే యువకుడు మృతి చెందడంతో ఆ కుటుంబాల్లో కన్నీటీ రోదనలు మిన్నంటాయి. శోకసంద్రంలో ఇరు కుటుంబాలు, బంధుమిత్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. అడ్డాకుల మండల పరిధి లోని టీడీపీ సీనియర్ కార్యకర్త ముష్టి బాలరాజు బుధవారం ఆకస్మాతుగా గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో ఆ కుటుంబ సభ్యులు ఏం చేయాలో చేయలేనిపరిస్థితి నెలకొంది. కొద్దిసేపటి క్రితం వరకు బాలరాజు బాగానే ఉన్నప్పటికీ ఆకస్మికంగామృతి చెందడం కుటుంబ సభ్యులు మరణ వార్తను జీర్ణించుకోలేక పోతున్నారు. బాలరాజు గతంలో సాక్షరభారత్‌లో గ్రామ కోఆర్డినేటర్‌గా పని చేవారు. ప్రస్తుతం ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. బాలరాజు కు బార్య భార్గవి తో పాటు కుమారుడు, కుమార్తె ఉన్నారు. అలాగే దోడగుంటపల్లి గ్రామానికి చెందిన రాజశేఖరన గత వారం రోజుల క్రితం గుండె పోటుకు గురికావడంతో హైదరాబద్ లోని ఆసుపత్రిలో గత10 రోజుల క్రితం ఆపరేషన్ చేశారు. కోలుకున్నట్లుగానే కోలుకొని వెంటనే బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో కోమా లోకి వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యులు చికిత్స అందించినప్పటికీ ఫలితం లేకపోయింది. మృతుడికి భార్య నాగలక్ష్మీతో పాటు ఇద్దరు కుతుళ్లు ఉన్నారు. రాజశేఖర్ మృతితో కుటుంబం పూర్తిగా వీధిన పడినట్లైంది.

## సీఎం సహాయ నిధి పేదల పాలిట వరం

**● ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి**


సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ

**కల్వకుర్తి, డిసెంబర్21, ప్రభాతవార్త:** పేద ప్రజలు అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం అధునాతనమైన వసతులతో కూడిన కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజల పాలిటవరమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. చారకొండ మండలం ఎర్రవల్లి గ్రామానికి చెందిన మీనాక్షికి మంజూరైన రూ.60వేల సీఎం సహాయ నిధి చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరప్రధాయినిగా నిలుస్తోందన్నారు. ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ వల్ల ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందారని, నిరుపేదలు ఎంతో ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ప్రాణాలతో జీవిస్తున్నారని ఆయన తెలిపారు. అదే విధంగా రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి, ఆమనగల్లు మండలాల ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఎంఈఓ సర్దార్‌నాయక్ గారి ఆధ్వర్యంలో టీఎల్‌ఎమ్ మేళాకి 23న తలకొండపల్లి, 30న నిర్వహించే కడ్తాల్ మండల సమావేశానికి హాజరు కావాలని ఎమ్మెల్సీని మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించారు.

## పాఠశాల సమయ వేళల్లో బస్సులు నడపాలి


అమరచింతలో రాస్తారోకో నిర్వహిస్తున్న విద్యార్థులు

**అమరచింత, డిసెంబర్ 21 ప్రభాతవార్త:** కాలేజీల్లో పాఠశాల సమయ వేళల్లో బస్సులు నడపాలని డిమాండ్ చేస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో అమరచింత మున్సిపల్ కేంద్రంలోని హెచ్‌పీ పెట్రోల్ బంకు దగ్గర విద్యార్థులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కె.రాఘవ మాట్లాడారు మరికల్ నుండి ఆత్మకూరు వరకు బస్సులు సమయ వేళలు పాటించకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బస్సులు లేక విద్యార్థులు చదువులు మధ్యలోనే మానేస్తున్నారని రద్దు చేసిన బస్సులను పునరుద్దరించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఆర్టీసీ పాసులు ఇచ్చిన బస్సులు లేక ప్రైవేటు ఆటోలకు విద్యార్థులు వెళ్తున్నారని ఆయన అన్నారు. విద్యార్థులు చేస్తున్న రాస్తారోకో దగ్గర ఎఎస్ఐ జమీర్ చేరుకొని విద్యార్థులతో మాట్లాడి ఆందోళన కొనసాగించారు. ఎఎస్ఐ ఆర్టీసీ అధికారులతో ఫోన్ సంప్రదింపులు జరిపారు.. ఆర్టీసీ అధికారులు విద్యార్థులకు హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళన విరమించారుజ రాస్తా రోకో వల్ల ప్రయాణికులు తీవ్రఇబ్బందులు పడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ నాయకులు అవినాష్, అక్బర్, చందు, చరణ్, వంశీ, శివ, అనిల్, అ శోక్, హర్షిత్, ప్రదీప్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇండ్లులేని పేదలకు న్యాయం జరగాలి


అమరచింతలో అఖిలపక్షం సమావేశం

**అమరచింత, డిసెంబర్ 21 ప్రభాతవార్త:** ఇండ్లులేని పేదలకు పట్టాలిచ్చి 25 ఏండ్లు గడుస్తున్న హద్దులు చూపలేదని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో 100 రోజులుగా కొనసాగుతున్న గుడిసెల పోరాటం పై బుధవారం అమరచింత మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వి.మంగమ్మ నాగభూషణం గౌడ్ అచలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు మాట్లాడుతూ దుంపాయికుంటలో ప్రభుత్వ భూమిని సర్వే చేయించి ఇండ్లులేని అర్హులను గుర్తించి ప్రభుత్వ అధికారులు, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సహకారంతో ఇండ్లులేని పేదలకు న్యాయం జరగాలని అచలపక్ష సమావేశంలో తీర్మాణించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ జీ.ఎస్ గోపి, సీపీఎం నాయకులు బి.వెంకటేష్, ఎస్.అజయ్, టీఆర్‌ఎస్ నాయకులు నర్సిములుగౌడ్, రమేష్, సీపీఐ నాయకులు విజయ్ రాములు, అబ్రహం, సీపీఐ ఎమ్‌ఎల్ ప్రజాపంథానాయకులు కె.రాజన్న, సామేలు, కాంగ్రెస్ అరుణ్ కుమార్, టీడీపీ మనోహర్ రాజు, బీజేపీ శ్రీనివాస్ యాదవ్, పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మించేందుకు సిఎం కృషి

**● జడ్పీ వైస్ ఛైర్మన్ వామన్‌గౌడ్**


ఇంటింటి సర్వే చేస్తున్న ఆశాకార్యకర్తలు

**కొత్తకోట, డిసెంబర్21 ప్రభాతవార్త:** ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మించేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని జడ్పీవైస్ ఛైర్మెన్ వామన్ గౌడ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని అమడబాకుల గ్రామంలో కుష్టు రోగులను గుర్తించేందుకు ఇంటింటా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీవైస్ ఛైర్మెన్ మాట్లాడుతూ క్షయ, కుష్టు రోగాలతో ఇంటింటి ఎప్పటికప్పుడు సర్వే నిర్వహిస్తూ వారికి సరైన వైద్య సదుపాయాలతో పాటు పౌష్టికాహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నారు. ప్రధానంగా జిల్లాకు ఒక వైద్యకళాశాలను ఏర్పాటు చేస్తున్నారని, ఇప్పటికే మూడు రోజుల్లో వైద్య కళాశాలలు ప్రారంభమయ్యాయని, వచ్చే ఏడాదితో మిగతా రెండు జిల్లాలో పూర్తవుతున్నాయని అన్నారు. అందుకు కావాల్సిన వైద్య సిబ్బందిని కూడా నియమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు ప్రారంభించిందని అన్నారు. ప్రధానంగా గ్రామాలలో పరిశుభ్రత పాటిస్తూ రోగాలు దరిచేరవన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శశిరెడ్డి, నారాయణ రెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ చరిత్రలో భారత్ జోడోయాత్ర చరిత్రాత్మక విజయం

**● కాంగ్రెస్ పార్టీ ప్రణాళికను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను ప్రతి ఇంటికి చేరవేయాలి**
**● రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జనవరి 26 నుంచి సకలజనుల సంఘర్షణ యాత్ర ప్రారంభం**
**● మాజీ మంత్రి డాక్టర్ చిన్నారెడ్డి**


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి చిన్నారెడ్డి

**వనపర్తి టౌన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో హత్ సే హత్ జోడో అభియాన్ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా.జి.చిన్నారెడ్డి మాజరై సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత మెంబర్ ఆఫ్ పార్లమెంట్ సభ్యులు రాహుల్‌గాంధీ బారత్ జోడో యాత్ర దేశ చరిత్రలో చాలా గొప్పగా నిలుస్తుందని దేశ చరిత్రలో చాలా గొప్పగా నిలుస్తుందని తేశానికి ఏం కావాలి, ప్రజల కష్టాలను ఎలా తీర్చాలి దేశ ఐక్యత కోసం దేశ వ్యాప్తంగా పాదయాత్ర చేస్తున్నారని భారత్ జోడోయాత్ర ఉద్దేశాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రణాళికను ప్రతి ఇంటికి చేరవేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలది లోపల దోస్తీ బయట కుస్తీ అంతే తప్ప ఆ రెండు పార్టీలు వేరు కాదని ఆరోపిస్తూ ఆ రెండు పార్టీల ప్రజావ్యతిరేక విధానాలనుప్రతి ఇంటికి చేరవేయాలని సూచించారు. జిల్లా సమావేశాల అనంతరం మండల సమావేశాలు, బూత్ లెవల్ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజల కష్ట సుఖాలలో బాగస్వామ్యంకావాలని, కార్యకర్తలు అందరు కష్టపడి ఐక్యతతో పనిచేయాలని సూచించారు. సమావేశం అనంతరం వనపర్తి డీసీసీ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైనారాజేంద్రప్రసాద్ యాద వ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రంగినేని అభిలాష రావు, వనపర్తి టౌన్ అధ్యక్షులు కిరణ్ కుమార్, జిల్లా బీసీసెల్ అధ్యక్షులు కోట్లరవి, ఫిషర్ చైర్మెన్ యాదయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గణేష్ గౌడ్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు శ్రీలతా రెడ్డి, కౌన్సిలర్ బ్రహ్మం, చిన్నంబాయి మండల అధ్యక్షులుచంద్రశేఖర్ యాదవ్, పెబ్బేరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ విజయవర్ధన్ రెడ్డి, బీరయ్య, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు గంజాయిరమేష్, వనపర్తిజిల్లా యువజన అధ్యక్షులు దివాకర్ యాదవ్, ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శులు కృష్ణవర్ధన్ రెడ్డి, అనుదీప్, శేఖర్, ఎండి బాబా, ఎండి వహీద్, రణధీర్‌రెడ్డి, ఎన్‌ఎస్‌యుఐజిల్లా అధ్యక్షులు రోహిత్‌రెడ్డి, చీర్ల చంధర్, కృష్ణ రెడ్డి, గ్రామస్థాయి నాయకులు, బూత్ ఎన్రోలర్లు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలుపెద్దఎత్తున పాల్గొన్నారు.

## వికలాంగుల మహాసభకు ఆర్థిక సాయం


వికలాంగుల సంఘం అధ్యక్షునికి ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎమ్మెల్యే ఆల

**కొత్తకోట, డిసెంబర్ 21 ప్రభాతవార్త:** అఖిల భారత మూడవ వికలాంగుల హక్కుల మహాసభ జిల్లా సదస్సుకు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆ సంఘం అధ్యక్షులు ప్రభుస్వామికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఈనెల 26నుండి 28వ తేదీ వరకు ఇట్టి మహాసభలు నిర్వహిస్తుండగా అందుకుఆర్థిక సహాయం అందించాలని ఆసంఘం అధ్యక్షులు కోరారు. అందుకు సానుకూలంగా స్పందించి ఆర్థిక సహాయం ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మెన్ చెన్నకేశవరెడ్డి, మార్కెటన డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, టీఆర్‌ఎస్ నాయకులు కృష్ణయ్యగౌడ్, వికాస్, కృష్ణ, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి బోర్లు ప్రారంభం


మంచి నీటి బోరు స్టార్ట్ చేస్తున్న దృశ్యం

**కొత్తకోట, డిసెంబర్21 ప్రభాతవార్త:** పట్టణంలోని 6వ వార్డులోని అంబేద్కర్ కాలనీలో మంచినీటి సమస్య ఉన్నందుకు అందుకు గాను శాశ్వత పరిష్కారం కోసం కాలనీలో వృధాగా ఉన్న రెండు బోరు బావులకు మోటర్లు బిగించి బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని ప్రారంభించారు. బోరు మోటర్లు బిగించిన కాలనీలో పైపు లైన్లు వేసి నల్లాలు ఏర్పాటు చేసి మంచినీటి ఇబ్బంది తలెత్తకుండా పనులను పూర్తి చేసినట్లు ఆ వార్డు కౌన్సిలర్ రవీందర్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్ రెడ్డి సహకారంతో ఇట్టి పనులను పూర్తి చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రాములు యాదవ్, ఖాజామైనుద్దీన్, కోఆప్షన్ సభ్యులువహిద్, వసీం, బీఆర్‌ఎస్ నాయకులుయాదయ్య సాగర్, తిమ్మన్న యాదవ్, వెంకటేష్, వినోద్ సాగర్, కార్తీక్, ప్రదీప్, ఆనంద్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్పీటిసిల సంఘం ఏర్పాటు


జిల్లా జడ్పీటిసిల సంఘం నియామకపత్రం అందజేస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబరు 21 ప్రభాతవార్త:** బుధవారం హైదరాబాద్‌లో జరిగిన నాగర్‌కర్నూల్ జిల్లా జడ్పీటిసిల సమావేశంలో జిల్లా జడ్పీటిసిల సంఘం ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా జడ్పీటిసి సంఘం అధ్యక్షుడిగా తిమ్మాజిపేట జడ్పీటిసి దయాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా పెంట్లవెల్లి జడ్పీటిసి చిట్టెమ్మ, ఉప్పునుంతలజడ్పీటిసి ప్రతాప్‌రెడ్డి, అచ్చంపేట జడ్పీటిసి మంత్రియా, ప్రధాన కార్యదర్శిగా పదర జడ్పీటిసి రాంబాబు, కోశాధికారిగా నాగర్‌కర్నూల్ జడ్పీటిసి శ్రీశైలంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## సివిల్‌సప్లై ఛైర్మన్ రవీందర్‌సింగ్‌కు సన్మానం


రవీందర్‌సింగ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** సివిల్‌సప్లై శాఖ చైర్మన్‌గా రవీందర్‌సింగ్ బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. రవీందర్‌సింగ్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జూలూరి రమేష్‌బాబు హజరై రవీందర్‌సింగ్‌ను పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## ఇంటింటికి గులాభి మొక్కల పంపిణీ


మొక్కలను అందజేస్తున్న కౌన్సిలర్ ఏజాస్

**కల్వకుర్తి, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటిలోని 17వ వార్డులో మున్సిపాలిటి నర్సరీలో పెంచిన వివిధ రకాల మొక్కలను బుధవారం కౌన్సిలర్ ఏజాస్ ఇంటింటికి తిరుగుతూ మొక్కలను అందించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఏజాస్ మాట్లాడుతూ మొక్కలను తీసుకున్న వారు అందరు కూఆ మొక్కలను ఎంతో జాగ్రత్తగా భద్రతతో పెంచాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్‌సిబ్బంది నాగర్జున అలివేలుఉన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలని వినతి

**కల్వకుర్తి, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కరించాలని కోరుతూ సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కల్వకుర్తి మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ నియోజకవర్గ ఇన్‌చార్జి పరుశరాములు హజరై మాట్లాడుతూ అర్హత కలిగిన వారందరికి సొంత స్థలాల్లో ఇండ్లు నిర్మించుకొనుటకు రూ.5లక్షలు తక్షణమే మంజూరు చేయాలని, ప్రభుత్వం ఇస్తామన్న రూ.3లక్షలు సరిపోవని ఆయన పేర్కొన్నారు. ధరణి పోర్టల్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించి అసైన్డ్ భూములను విరాసత్ మరియు వారసులకు పట్టా మార్పిడి చేయుటకు తక్షణమే ప్రారంభించాలని కోరారు. రాజకీయ జోక్యం లేకుండాఅర్హత కలిగిన వారందరికి దళితబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డీటీకి అందించారు. కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు శ్రీనివాసులు, రవీందర్, రాజు, పురుషోత్తం, శ్రీను, నిరంజన్, శంకర్ తదితరులు ఉన్నారు.



## వనపర్తికి రైల్వే లైన్ మంజూరు చేయండి

**వనపర్తి టౌన్,డిసెంబర్ 21 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రానికి రైల్వే లైను మంజూరు చేయాలని కోరుతూ బుధవారం వనపర్తి పట్టణానికి వచ్చిన కేంద్ర రైల్వే బోర్డు సభ్యురాలు ఉమారాణికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ వినతిపత్రం అందజేశారు. గతంలో రైల్వే లైన్ కోసం చేసిన అనేక ఉద్యమాలకు సంబందించిన పలు పత్రికల్లో వచ్చిన వార్త కథనాలను ఆమెకు అందజేశారు. వనపర్తి కి మంజూరైన రైల్వే లైన్ ను గద్వాల వరకు పూర్తి చేసి మిగతా ది అసంపూర్తిగా వదిలేశారని వనపర్తి జిల్లా కేంద్ర రావడం వల్ల సౌకర్యాలు ఎన్నో పెరిగాయని ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే రైల్వేలైన్‌ను మంజూరు చేయాలని దీంతో పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందని వివరించారు. కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షులు రామ్మోహన్, మహిళా బీజేపీ మోర్చ జ్యోతి, ఉపాధ్యక్షులు సుమిత్రమ్మ,బీజేపీ కార్యదర్శి పద్మ, బీజేపీ పట్టణ అధ్యక్షులు రామ్మోహన్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు అనుజ్ఞా రెడ్డి, బీజేపీ అధికార ప్రతినిధి బచ్చురావు, జిల్లా బీజేపీ కార్యదర్శి పరుశురాం, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ గౌడ్, మహిళా మోర్చ అధ్యక్షులు కల్పన, బీజేపీ జిల్లా మహిళా మోర్చ నాయకురాలు మంగమ్మ, సూగూరు లక్ష్మీ,పాల్గొన్నారు.

## గర్భిణులకు కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ అందజేత

**లింగాల,డిసెంబరు 21 ప్రభాతవార్త:** గర్భిణీ స్త్రీలలో వచ్చే రక్తహీనతను అరికట్టడానికి వారి పోషకాహార స్థాయిని మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కెసిఆర్ న్యూట్రిషన్ కిట్‌ను అందిస్తుందని వైద్యాధికారి శివకుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు కెసిఆర్ న్యూట్రిషన్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శివకుమార్ మాట్లాడుతూ గర్భవతులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెండు, మూడోసారి పరీక్షలు చేసుకున్న తర్వాత కెసిఆర్ న్యూట్రిషన్ కిట్‌ను అందిస్తున్నట్లు తెలిపారు. కెసిఆర్ న్యూట్రిషన్ కిట్‌లో మొత్తం 7రకాల వస్తువులు ఉంటాయని గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 60మంది గర్భిణీ స్త్రీలకు గాను బుధవారం రోజు 20మంది గర్భిణీ స్త్రీలకు కెసిఆర్ న్యూట్రిషన్ కిట్‌ను అందజేశామని తెలిపారు. తల్లి ఆరోగ్యంగా ఉంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలనే ఆలోచనతో సీఎం కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. కెసిఆర్ న్యూట్రిషన్ కిట్‌లో ఉన్న వస్తువులను ఉపయోగించుకుని గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఆసుపత్రి డెవలప్‌మెంట్ సొసైటీ ఛైర్మన్ లింగమ్మ,సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, టిఆర్ఎస్ నాయకులు మల్లేష్, ఆంజనేయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**పదర,డిసెంబరు 21 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం 20 మంది గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమానికి పదర సర్పంచ్ ప్రవీణ్‌కుమార్, ఎంపిటిసి ఎల్లమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. గౌతమ్ మాట్లాడుతూ న్యూట్రిషన్ కిట్లకు 150 మంది లబ్దిదారులు ఉన్నారని ఈరోజు 20 మందికి న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. మాతా, శిశు మరణాలను తగ్గించడం కోసం గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం న్యూట్రిషన్ కిట్లను మంజూరు చేసిందని ఆయన అన్నారు. న్యూట్రిషన్‌తో పాటు ఆకుకూరలు, కూరగాయలు, పాలు, పళ్ల తదితర పౌష్టికాహారం తీసుకున్నట్లయితే మాతా, శిశువులు ఆరోగ్యంగా ఉంటారని డా. గౌతమ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎఎన్ఎంలకు యూనిఫాం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపి హెచ్ఇఒ బిక్కులాల్,సూపర్‌వైజర్ మంగ్లీబాయ్, హెల్త్ అసిస్టెంట్ మల్లయ్య,ఆశా వర్కర్లు తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**బిజినేపల్లి,డిసెంబరు 21 ప్రభాతవార్త:** గర్భిణీల మెరుగైన ఆరోగ్యానికి పోషకాహార కిట్లు ఉపయోగపడతాయని ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండల పరిధిలోని పాలెం, బిజినేపల్లి, లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం తెలంగాణ రాష్ట్రప్రభుత్వం నూతనంగా గర్భిణీలకు ప్రవేశపెట్టిన కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ల పంపిణీ ప్రారంభించి మాట్లాడారు. అర్హులైన ప్రతి గర్భిణీ తప్పనిసరిగా కెసిఆర్ న్యూట్రిషన్ కిట్‌ను వైద్య ఆరోగ్య సిబ్బందిని అడిగి పొందాలని సూచించారు. ఉప జిల్లావైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఎం. వెంకటదాసు మాట్లాడుతూ న్యూట్రిషన్ కిట్లలో పోషక ఆహార స్థాయిని పెంచే వివిధ రకాల సరుకులైన హార్లిక్స్ పౌడర్, ఐరన్ సిరప్‌లు, ఆరోగ్య మాత్రలు, నెయ్యి, ఖర్జూరాలు ప్రతి గర్భిణీ, నవజాత శిశువుల పెరుగుదలకు, వ్యక్తిగత ఆరోగ్యానికి తోడ్పడతాయని అన్నారు. లట్టుపల్లి, గౌరారం వివిధ తండాలకు చెందిన 25 మంది గర్భిణీలకు న్యూట్రిషన్లకు కిట్ల పంపిణీ చేశారు. ప్రతి గర్భినీ ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవించాలని ఆయన సూచించారు.మహిళా ఆరోగ్యకార్యకర్తలకు ప్రభుత్వం అందించిన చీరలను అందజేశారు. కార్యక్రమంలో లట్టుపల్లి సర్పంచ్ జంగం వెంకటయ్య,గిరిజన తండా సర్పంచ్ జ్యోతి, నాయకులు తేలేటి వెంకటరెడ్డి, వంశినాయక్, వైద్యారోగ్య సిబ్బంది పోలా శ్రీధర్, కిస్తమ్మ, బొజ్జమ్మ, వరలక్ష్మి, జ్యోతి, నగేష్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్టర్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా గట్టుమీది భానుప్రసాద్, ఎండీ రషీద్

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 21 ప్రభాతవార్త:** తెలంగాణ పంచాయితీరాజ్ మినిస్టర్ ఉద్యోగుల సంఘం జిల్లా ఎన్నికలు బుధవారం వనపర్తి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా గట్టుమీది భనుప్రసాద్, ప్రధాన కార్యదర్శి గా ఎండి రషీద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా లక్ష్మీకాంత్ రెడ్డి,నాగేశ్వర్ రెడ్డి, ఇబ్రహీం, కొండ శ్రీను లను ఎన్నుకున్నారు. అలాగే అసోసియేట్ అధ్యక్షులుగా పరమేశ్వర్ రెడ్డి,కోశాధికారిగా సుజాత ఎన్నికైనట్లు రాష్ట్ర శాఖసహాయ అధ్యక్షుగు గుండు శ్రీనివాస్ రావు తెలిపారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి సంఘంబాధ్యులుగా ఎన్నుకోవడం పై సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. అందరిని కలుపుకొని పోతూ ప్రతి ఒక్కరి సహకారంతో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి సంఘం ప్రతిష్ట పెంచే విధంగా పని చేస్తామని వారు తెలిపారు.

## ప్రపంచ మానవహక్కుల సంఘం తెలంగాణ ఛైర్మన్‌గా ఎల్.తిరుపతిరెడ్డి

**వనపర్తి ప్రతినిధి(కొత్తకోట),డిసెంబర్21 ప్రభాతవార్త:** ప్రపంచ మానవహక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర ఛైర్మెన్‌గా కొత్తకోట పట్టణానికి చెందిన లచ్చన్నగారి తిరుపతి రెడ్డి ఎన్నికయ్యారు. ప్రపంచ మనవహక్కుల సంఘం జాతీయ ఛైర్మెన్ ఎం సుబ్బారెడ్డి, జాతీయ పీఆర్ఓ తౌట్‌రెడ్డి సంతోష్ రెడ్డి, జాతీయ కోఆర్డినేటర్ కొండ సంతోష్‌ల ఆధ్వర్యంలో తిరుపతి రెడ్డి ని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతను అప్పగించిన జాతీయ ఛైర్మెన్ సుబ్బారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. సామాన్యులకు చట్టాలపై అవగాహన కల్పించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, అక్రమ కేసుల ద్వారా వేధింపులకు గురి అవుతున్న వారికి అండగా నిలబడతానని ఆయన తెలిపారు. త్వరలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేటే పాఠశాలలో సమాచార హక్కు చట్టం పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి విద్యార్థులకు చట్టం పై అవగాహన కల్పిస్తామని అన్నారు.

## ఎల్ఓసి లెటర్ అందజేసిన నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్,డిసెంబరు21 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని బిజినేపల్లి గ్రామానికి చెందిన సురేందర్,సిద్దుల అంజనమ్మ హైద్రాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు చేయించిన ఎల్‌ఓసి లెటర్‌ను ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి తెలియజేశారు.బిజినేపల్లి మండలకేంద్రానికి చెందిన సురేందర్ మోకాలు చిప్పల ఆపరేషన్ నిమిత్తం రూ.76 వేల ఎల్‌ఓసి అందజేశారు.అదేవిధంగా బిజినేపల్లి మండల కేంద్రా నికి చెందిన సిద్దులఅంజనమ్మ లివర్ సంబంధిత చికిత్స నిమిత్తం లక్ష 50 వేల ఎల్‌ఓసి అందజేశారు.

## సిసిరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన పుర ఛైర్మన్

**కల్వకుర్తి,డిసెంబరు 21 ప్రభాతవార్త :** కల్వకుర్తి పట్టణ పరిధిలో 11వ వార్డు విద్యానగర్‌లో సిసి రోడ్డు నిర్మాణం పనులను బుధవారం పురఛైర్మన్ ఎడ్మసత్యం టెంకాయ కొట్టి ప్రారంభించారు. మాట్లాడుతూ విద్యానగర్‌లో చెన్నయ్యసార్ ఇంటి ముందుగా వెళ్లే రోడ్డు సరిగా లేనందున కాలనీ ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నందున పార్లమెంట్ సభ్యులు రాములు ఎంపి నిధులు రూ. 5 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం చేయిస్తున్నామని వారు తెలిపారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కుపుముల చైతన్య కిశోర్‌రెడ్డి, చెన్నయ్య, లాలూయాదవ్, శేఖర్, వర్కల శివ, పురసిబ్బంది,కాలనీవాసులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The General Public hereby informed that **AMGOTHU HEMLA S/o AMGOTHU SEETHYA**, aged about 40 years, Occ: Govt Employee, Resident of Achampet Village & Mandal, Mahaboobnagar District., has apporached the Shriram Finance Ltd., Kukatpally Branch, Hyderabad., by put his documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections, Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **AMGOTHU HEMLA S/o AMGOTHU SEETHYA**, and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Plot No.28/1, area 121 Sq.Yds., & Plot No.28/2, area 75 Sq.Yds., Total admeasuring 196 Sq.Yds, in Sy.No.287, Situated at Achampet Village & Mandal, Mahaboobnagar District., and Bounded by: North: 30' Road, South: Plot No.29, East: Plot No.1 & 2, West: 25' Road.

**Sd/- R. VENKATESHWAR RAO**
**Advocate**
# 5-3-29, Near Ramalayam Temple, Kukatpally, Hyderabad-72.
Cell: 9391093566, 8519985749.

## కమ్మ మహిళా సేవా సమితి ఆధ్వర్యంలో మానసిక వికలాంగులకు చేయూత

**రాజాపూర్,డిసెంబరు 21 ప్రభాతవార్త:** జడ్చర్లలో గల శ్రీ సత్యేశ్వర సేవాశ్రమంలో సుమారు 86 మంది మానసిక వికలాంగులకు షాద్‌నగర్ కమ్మ మహిలా సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం, పండ్లు పంపిణీ చేసి ఆశ్రమానికి 11 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మహిళా సంఘం నాయకురాళ్లు మాట్లాడుతూ మతిస్థిమితం లేక పిచ్చివాళ్లలా రోడ్లపై తిరిగే అభాగ్యులను చేరదీసి వారికి అన్ని విధాలుగా సేవచేస్తూ వారి ఆలనా, పాలన చూస్తున్న నిర్వాహకులను అభినందించారు. వీరికి మావంతుగా సహాయం చేయడం సంతోషంగా ఉందని, ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో పాతూరి ఇందిరాదేవి, పినపాక మంగాదేవి,నువ్వుల రమావేవి, జొన్నలగడ్డ మాధవి, పాతూరా ఉదయ్, ఆలూరి నాగరాజు, గుదె శివరాణి, భీమినేని నాగమల్లేశ్వరి, పోపురి అంజలి, మాకినేని వాణి, కల్లూరి నాగలక్ష్మి, దండమూడి సాయిభార్గవి, వట్టికుటి విజయ, బొల్లినేని శ్రీదేవి, ఆలపాటి విజయ, నాగులపాటి తులసి పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్‌ను అభివృద్ధితోపాటు, ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దుతా!

### అయ్యప్పకొండ అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది : రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు21 ప్రభాతవార్త:** పద్మావతి కాలనీ సమీపంలోఉన్న అయ్యప్ప కొండ అభివృద్ధికి తనశక్తి వంచనలేకుండా సహకారం అందిస్తానని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం అయ్యప్ప కొండ దేవాలయం వద్ద రూ. 25 లక్షల వ్యయంతో నిర్మించిన షెడ్‌నుమంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ అయ్యప్పకొండ అభివృద్ధిలో భాగంగా మెట్లు, రహదారి, షెడ్డు నిర్మించడం జరిగిందని, అంతేకాక కిందినుండి మరో రహదారి కోరగా దానిని కూడా వేయిస్తున్నామని తెలిపారు. పక్కనే పద్మశాలి కమ్యూనిటివారి విజ్ఞప్తి మేరకు మార్కండేయ దేవాలయంతో పాటు,సంత్ సేవాలాల్ మహ రాజ్ దేవాలయం నిర్మించడం జరిగిందని, శ్రీనివాస కాలనీలో గ్రామీణపోలీస్ స్టేషన్ వెనకవైపు దేవాలయాన్ని అభివృద్ధి చేశామని, పట్టణంలో ఉన్న 8 కులాలు, మతాల ప్రార్థనా స్థలాలను అభి వృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. మన్యంకొండలో రూ. 80 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం జరి గిందని, తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి రోప్‌వే ఏర్పాటు చేస్తున్నామని, దీంతోపాటు, నిత్యాన్నదాన సత్రం, కళ్యాణకట్ట, కోనేటి అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు. అయ్యప్ప కొండపై పూజలు, యజ్ఞయాగాలు చేయడం సంతోషకరమని, భవిష్యత్తులో కూడా అయ్యప్ప దేవాల యం అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని, ఒకప్పుడు కొండపై తాగడానికి మంచినీళ్లు కూడా ఉండేవి కాదని, ఇప్పుడు మిషన్ భగీరథ ద్వారా అతిపెద్ద ట్యాంకును అయ్యప్ప కొండపై నిర్మించడం జరిగిందని, దేవాలయానికి వచ్చే భక్తుల కోసం మంచినీరు, ఆహారం వంటివి అందించడం సంతోషకరమని అన్నారు. మున్సిపల్ ఛైర్మన్ కెసి నరసింహులు,వైస్ ఛైర్మన్ గణేష్, అడ్వకేట్ భగవంతరావు, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షులు నటరాజ్, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, మాజీ మార్కెట్ కమిటి అధ్యక్షులు రాజేష్ పాల్గొన్నారు.



అయ్యప్ప కొండ దేవాలయంవద్ద నిర్మించిన షెడ్



షెడ్‌ను ప్రారంభిస్తున్న మంత్రి

# ఉద్యోగులకు పూర్తిస్థాయిలో బయోమెట్రిక్ విధానం అమలు

### ●మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు21 ప్రభాతవార్త:** జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, నూతన కలెక్టరేట్ కార్యాలయంలో ఆవరణలోకి వచ్చినందున సమయ పాలన, క్రమశిక్షణ, పారదర్శకతను దృష్టిలో ఉంచుకుని జనవరి 1,2023 నుండి పూర్తిస్థాయిలో ఉద్యోగులకు బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు తెలిపారు. అందువల్ల ఈనెల 22 సాయంత్రం 4 గం.లలోగా జిల్లా అధికారులందరు వారి కార్యాలయాలలో పనిచేసే ఉద్యోగుల పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. బయోమెట్రిక్ విధానంపై బుధవారం ఆయన కొత్త కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ నుండి జిల్లా అధికారులతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జనవరి 1 నుండి ఎలాంటి మాన్యువల్ హాజరు రిజిస్టర్లు ఉండవని, ఉద్యోగుల హాజరు మొత్తం బయోమెట్రిక్ విధానం ద్వారానే తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. అందుకు గాను 4 బయోమెట్రిక్ మిషన్లను కొనుగోలు చేయడం జరిగిందని, కలెక్టరేట్‌తో సహ తక్కిన అన్ని కార్యాలయాల ఉద్యోగులు వారి వారి బయోమెట్రిక్‌ను తప్పనిసరిగా ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. బయోమెట్రిక్ విధానం వల్ల ఉద్యోగులలో క్రమశిక్షణతో పాటు, సమయ పాలన, పారదర్శకత ఉంటుందని అందువల్ల అందరు సహరించి బయోమెట్రిక్ విధానాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఆయా కార్యాలయాలలో పని చేస్తున్న రెగ్యులర్ ఉద్యోగులు, అవుట్‌సైనింగ్, కాంటీంజెంట్, ఫిక్స్‌డ్ టెన్యూర్ ఉద్యోగులు, ఎన్ఎంఆర్ ఉద్యోగులు అందరు కూడా వెంటనే వారి సమాచారాన్ని జిల్లా ఇన్ఫర్మేటివ్ అధికారికి సమర్పించాల్సిందిగా ఆదేశించారు. జిల్లా అధికారులు తప్పనిసరిగా డిస్ట్రిక్ట్ ఆఫీస్ మాన్యువల్ ప్రకారం సాధారణ సెలవులకు జిల్లా కలెక్టర్‌కు సమర్పించాలని, ఈఓఎల్, ఇతర సెలవుల కోసం సంబంధిత శాఖ అధిపతికి పంపుతూ తనకు కూడా సమాచారం అందించాలని ఆదేశించారు. బయోమెట్రిక్ విధానంపై ఈనెల 23న పాయింట్ పర్సన్‌లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, అందువలన ఈ ఆఫీస్ ఫైళ్లను నిర్వహిస్తున్న పాయింట్ పర్సన్లు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ విధానంలో భాగంగా ప్రతి ఉద్యోగికి ఒక శాశ్వత ఐడికార్డు జారీ చేయడం జరుగుతుందని,ఆధార్ ఆధారంగా జారీ చేస్తున్న ఈ ఐడి కార్డులో ఉద్యోగికి సంబంధించిన ఆధార్‌లోని చివరి నంబర్లతో పాటుపేరు, ఇతర వివరాలు ఫొటో ఉంటాయని, బయోమెట్రిక్ మిషన్‌లో కార్డు చూపించిన వెంటనే నంబర్ డిస్‌ప్లే అవుతుందని అనంతరం వేలిముద్ర ఇచ్చిన వెంటనే అటెండెన్స్ రికార్డు అవుతుందని ఆయన తెలిపారు. ఈ విధానం వల్ల ఆయా కార్యాలయాలలో ప్రతి ఉద్యోగి నెలలో ఎన్ని రోజులు కార్యాలయానికి సమయానికి వచ్చింది, ఎన్ని రోజులు టూర్లో ఉండింది, అదేవిధంగా సెలవు తీసుకున్నది, అన్ని వివరాలు నమోదవుతాయని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, బయోమెట్రిక్ విధానంపై సూచనలు చేశారు. అదేవిధంగా జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి మూర్తి బయోమెట్రిక్ విధానాన్ని వివరించారు. ఆర్డీఓ అనిల్‌కుమార్, ఏఓ శ్రీనివాసులు తదితరులు హాజరయ్యారు.





సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు

# కంటి వెలుగు కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

### ●వనపర్తి అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్



**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్21 ప్రభాతవార్త:** జనవరి 18న నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఐడిఓసీ సమావేశ మందిరంలో కంటి వెలుగు తెలంగాణ క్రీడా ప్రాంగణం,తెలంగాణకు హరితహారం, మున్సిపల్ ట్యాక్స్, స్వచ్ఛత సర్వేక్షన్, బడ్జెట్ తయారీ తదితర అంశాలపై అధికారుతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 18నుండి ప్రారంభమయ్యే కంటి వెలుగు కార్యక్రమానికి అధికారులు సిద్దంగా ఉండాలని జిల్లాలోని ఎంపిక చేసిన కేంద్రాలలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. 28 టీంలు పర్యవేక్షిస్తాయని ప్రతి టీం కు మెడికల్ ఆఫీసర్ ఉంటూ పర్యవేక్షిస్తూ ఉంటారని తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమానికి వచ్చే వారు ఆధార్‌కార్డులు తీసుకు రావాలని తెలిపారు. కంటి వెలుగు నిర్వహించే క్యాంపులలో తాగునీరు, టాయిలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. తెలంగాణ క్రీడ ప్రాంగణానికి ఏర్పాటు చేయని వారు అప్రూవల్ తీసుకోవాలని ఆదేశించారు. తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతి నర్సరీలో 100% మొక్కలు ఉండేలా నర్సరీ నిర్వాహకులు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రతి సంవత్సరం జనవరి 31 నాటికి బడ్జెట్ తయారీ ప్రణాళిక సిద్ధంచేసుకోవాలని అన్నారు.స్వచ్ఛ సర్వేక్షణ్ పై పర్యవేక్షణ నిర్వ హించాలని ఆదేశించారు. అందరు కమిషనర్లు శానిటేషన్ పై దృష్టి సారించి ఆయా వార్డులలో పరిశుభ్రత చర్యలు చేపట్టాలని అన్నారు. ప్లాస్టిక్ నిషేదించినందుకు ఎక్కడైనా వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలనిఅన్నారు.ప్రతి రోజు పన్నుల వసూళ్లకై కమిషనర్లు దృష్టి సారించాలని అన్నారు. షాపుల కిరాయిలు వసూలు చేయా లని టేడ్ లైసెన్స్100% పన్నులు వసూలు చేయాలని అన్నారు.అలాగే పాపరి ట్యాక్స్ తప్పక వసూలు చేయాలని అన్నారు. ఫిబ్ర వరి 15లోపు అన్ని రకాల పన్నులు 100% పూర్తి చేయాలని అన్నా రు. మున్సిపాలిటీలలో ఆన్ గోయింగ్ పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ విక్రంసింహారెడ్డి,డీఎంహెచ్ఓ రవిశంకర్,పెబ్బేరు, కొత్తకోట, అమరచింత, ఆత్మకూర్ మున్సిపల్ కమీషనర్లు బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

# ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వహించాలి

### ●ప్రజల ధన,మాన, ప్రాణ రక్షణ మన ప్రథమ కర్తవ్యం: డీఎస్పీ సత్యనారాయణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, (నారాయణపేట),డిసెంబరు 21 ప్రభాతవార్త:** వార్షిక తనిఖీల్లో భాగంగా నారాయణపేట సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కె. సత్యనారాయణ బుధవారం ఉదయం మాగనూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పోలీసు సిబ్బంది పరేడ్‌ను పరిశీలించారు. అనంతరం పోలీసన స్టేషన్ చుట్టు పరిసరాలను పరిశీలించి పోలీస్ సిబ్బందితో పాటు కలిసి మొక్కలు నాటారు. పోలీస్ స్టేషన్‌లో ఉన్న రికార్డులను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లో ఉన్న రికార్డులను తనిఖీ చేశారు. అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న సిడి ఫైల్స్‌ను, పెండింగ్ ట్రయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కెసెస్‌లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ చుట్టు పరిసరాలను పరిశీలించి పోలీస్ సిబ్బందితో పాటు కలిసి మొక్కలు నాటారు. పోలీస్ స్టేషన్‌లో ఉన్న రికార్డులను తనిఖీ చేశారు. అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న సిడి ఫైల్స్‌ను పెండింగ్ ట్రయల్‌లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్‌లో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. పోలీస్ అధికారులు, సిబ్బందితో ఇంట్రాక్టివ్ సెషన్ నిర్వహించారు. సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకుని జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి పరిశీలించడం జరు గుతుందని తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో అధికారులు, సిబ్బంది పోటీపడి విధులు నిర్వహించాలని అంకిత భావంతో విధులు నిర్వహించే వారికి రికార్డులు, అవార్డులు ప్రతినెలా ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఫంక్షనల్ వర్టికల్ వారిగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలు, వారు నిర్వహస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. వర్టిల్ వారిగా అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాలని ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు.ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలు సుకుని తక్షణ సేవలు అందించాలన్నారు. రౌడీలు, కేడీలు, సస్పెక్ట్స్, సంఘ విద్రోహశక్తులపై నిరంతర నిఘా ఉంచి, వారి కదలికలను గమనించాలని తెలి పారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు పాత నేరస్తు లను తనిఖీ చేయాలని తెలిపారు. విధి నిర్వ హణలో రోల్ క్లారిటీ, గోల్ క్లారిటీ ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని సూచించారు. ప్రజల రక్షణ గురించి ఎల్లవేళలా అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలన్నారు. విపిఓ పోలీస్ ఆఫీసర్ సంబంధిత గ్రామాలను సందర్శించి ప్రజలకు ఉన్న సమస్యలపై ఆరా తీయాలన్నారు. సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సిసిటిఎన్ఎస్ (క్రైమ్, క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ సిస్టం) ద్వారా ప్రతి దరఖాస్తులను, ఎఫ్ఐఆర్‌లను, సిడిఎఫ్, పార్ట్1, పార్ట్2 రిమాండ్ సిడి, చార్జ్‌షీట్, కోర్టు డిస్పోజల్ ఆన్‌లైన్‌లో ప్రతిరోజు ఎంటర్ చేయాలని ఆదేశించారు. సాంకేతికతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని కేసులలో శిక్షణ శాతం పెంచాలని సూచించారు. పోలీస్ స్టేషన్ రికార్డులు, సిడి ఫైల్స్‌లో ఇన్వెస్టిగేషన్ ఎస్ఓపి ప్రకారం క్రమ పద్దతిలో ఉన్నందున ఎస్సై సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో సిఐ సీతయ్య, ఎస్సై నరేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటుతున్న డీఎస్పీ

## క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ కిట్ల పంపిణీ

**కల్వకుర్తి,డిసెంబరు 21 ప్రభాతవార్త:** ప్రపంచ వ్యాప్తంగా ఏసుక్రీస్తు సమస్త మానవాళికి దైవ దూత ఏసుక్రీస్తు అని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని స్వాతి మిని ఫంక్షన్ హాల్‌లో క్రైస్తవ సోదరులకు క్రిస్టమస్ కిట్లు పంపిణీ చేశారు. అంతకు ముందు వారికి క్రిస్టియన్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ కరుణామయుడు ఏసు కృపకు ప్రతి ఒక్కరూ పాత్రులు కావాలని ఎమ్మెల్యే ఉపదేశించారు. సెమి క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం క్రైస్తవ సోదరులకు క్రిస్టమస్ కిట్లు పంపిణీ చేశారు. హైద్రాబాద్‌లో క్రైస్తవులకు భూమి కేటాయించిన ఘతన కెసి ఆర్‌దని అలాగే 10 కోట్లతో క్రైస్తవ భవన నిర్మాణం చేపట్టనున్నారని ఆయన క్రైస్తవ భవనానికి భూమిపూజ చేశారు. సీఎం కెసిఆర్ క్రైస్తవ పక్షపాతి అని ఆయన అన్నారు. హిందువుల పండగలకు కూడా బట్టలు ముస్లింలకు రంజాన్ కానుక, గిరిజనులకు, దళితుల పండగలను మత సామరస్యం చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌పేర్కొన్నారు. హైద్రాబాద్ విశ్వ నగరంగా ఏర్పాటు చేశారు.సీఎం కెసిఆర్ కల్వకుర్తి పట్టణానికి 50వేలు అలాగే నియో జకవర్గంలో ప్రతి మండలానికి 30 వేల చొప్పున నిధులు మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి తహసిల్దార్ రాంరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ సత్యం, ఎంపిపి సామ మనోహర చెన్నకేశవ, వైస్ ఎంపిపి కొండూరు గోవర్ధన్, కౌన్సిలర్ మనోహర్‌రెడ్డి,రుక్నద్దిన్,ఎంపిటిసి రవిందర్‌రెడ్డి, కల్వకుర్తి బిఎస్ఆర్ మండల పార్టీ అధ్యక్షులు సింగం విజయ్‌గౌడ్, మాజీ కౌన్సిలర్ రామరాజు, సిఐ సైదులు, పాస్టర్‌లు ఆనంద్,జయరాజ్, దేవపుత్ర బాలకోటయ్య,ఎలీషా,జాషువా, కమిటి సభ్యులు ఆనంద్ కుమార్,దయానంద్, ప్రకాష్, అల్లాజీ, ప్రశాంత్, పాల్గొన్నారు.



క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే

## సంతోషంగా క్రిస్మస్ పండగ జరుపుకోవాలి: ఎంపిపి

**రాజాపూర్,డిసెంబరు 21 ప్రభాతవార్త:** క్రిస్మస్ గిఫ్టలను ఈనెల 23వ తేదీన పూర్తి చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ఇందుకనుగుణంగానే అధికారులు ఏర్పాట్లు చేపడుతున్నారు. ఇందులో భాగంగానే బుధవారం రాజాపూర్ మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రాంబాయి సమక్షంలో క్రిస్మస్ దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి సుశీల రమేష్‌నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాల పండగలకు సమాన ప్రాధాన్యతను ఇస్తున్నట్లు దసరా పండగకు మహిళలకు బతుకమ్మ చీరలు అందించినట్లుగా, రంజాన్ పండగకు ముస్లింలకు రంజానన తోఫా సమకూర్చినట్లుగా, క్రిస్మస్ పండగకు క్రైస్తవులకు క్రిస్మస్ గిఫ్టలను అందిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరు పండగను సంతోషంగా జరుపుకోవాలని, నిరుపేదలకు క్రిస్మస్ గిఫ్ట్ ప్యాక్‌లు, బట్టలు పంపిణీ చేస్తున్నదని అన్నారు. ప్రతి పేదవారు సంతోషంగా క్రిస్మస్ పండగ జరుపుకోవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం హిందువులకు బతుకమ్మ పండగకు బతుకమ్మ చీరలు, రంజాన్ సందర్భంగా ముస్లింలకు బట్టల పంపిణీ, క్రిస్మస్ సందర్భంగా పేద క్రైస్తవులకు గిఫ్ట్ ప్యాక్‌ల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టి పండగలు ప్రతిఒక్కరు సంతోషంగా జరుపుకొనుటకు కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ రాంబాయి, ఉప తహసిల్దార్ భరత్‌కుమార్, ఆర్ఐ ఖదీర్, మండలకోఆప్షన్ సభ్యులు అల్తాఫ్‌బేగ్, ఫయాజ్‌బేగ్, శేఖర్, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఏకాగ్రత పెంచేందుకు కృషి

### పీయూలో బ్లైండ్ ఫోల్డ్ గేమ్ నిర్వహించిన డిపార్ట్‌మెంట్ హెడ్ ఎన్ అర్జున్‌కుమార్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, 21ప్రభాతవార్త:** పాలమూరు యూనివర్సిటీలో బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం బ్లైండ్ ఫోల్డ్ గేమ్ నిర్వహించారు.ఓ వ్యక్తి కండ్లకు గుడ్డకట్టి మరొకరు నిశ్శబ్దంగా దారిలో నడిపించడం ద్వారా విద్యార్థుల అవగాహనను పరీక్షించారు. ఇలా చేయడం ద్వారా ప్రతి ఒక్క విద్యార్థి ఏకాగ్రత స్థాయిని పెంచుతుందని డిపార్ట్‌మెంట్ హెడ్ ఎన్ అర్జున్‌కుమార్ తెలిపారు. తక్కువ వనరులు ఉన్నప్పటికీ నాయకుడు అనుచరులకు మార్గనిర్దేశం చేస్తాడని, అనుచరులు నాయకులను విశ్వసిస్తున్నందునే నాయకులపై గుడ్డిగా నమ్మకం కలిగి ఉంటారని ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు జావిద్, డాక్టర్ ఎం అరుంధతి, ప్రిన్సిపాల్ ఎన్ కిశోర్ విద్యార్థులను అభినందించారు.

